1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 258 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 23 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 258 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 23 July 2025 PAGES : 8 PRICE : 3/-

# నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ..



## ఏపీకి రూ.5,000 కోట్లు కావాలని విజ్ఞప్తి

- ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీకి అదనంగా రూ.5,000 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి
- పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం ఈ నిధులు కోరిన సీఎం
- గతంలో ఇదే పథకం ద్వారా రాష్ట్రానికి రూ.2,010 కోట్లు వచ్చాయని వెల్లడి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 22)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అదనంగా రూ.5,000 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు. ఈ మేరకు ఆయన ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్రాల మూలధన పెట్టుబడుల కోసం కేంద్రం అందిస్తున్న ప్రత్యేక సహాయ పథకం -మిగతా 2లో

## ఉపరాష్ట్రపతి ఎన్నికకుజస్టిస్ సుదర్శన్‌రెడ్డి నామినేషన్ దాఖలు



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 22)

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీతో పాటు ఇతర మిత్రపక్షాల నేతల సమక్షంలో ఆయన నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అయిన రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీకి సమర్పించారు. నామినేషన్ పత్రాలపై సుమారు 160 మంది విపక్ష ఎంపీలు సంతకాలు చేశారు.

పత్రాలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి రశీదు ఇవ్వడంతో నామినేషన్ ప్రక్రియ ముగిసింది. కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ మాజీ మంత్రి పి.చిదంబరం, ఎన్సీపీ(ఎస్పీ) అధ్యక్షుడు శరద్‌పవార్, సమాజ్‌వాదీ పార్టీ నేత రామ్‌గోపాల్‌యాదవ్, డీఎంకే నాయకుడు తిరుచ్చి శివ, టీఎంసీ ఎంపీ శతాబ్దిరాయ్, శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్‌రౌత్, సీపీఎం ఎంపీ జాన్‌బ్రిటాస్, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పార్లమెంటు ఆవరణలోని మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభ్ భాయ్‌పటేల్, జవహర్‌లాల్ నెహ్రూ, బి.ఆర్.అంబేడ్కర్, మహాత్మా జ్యోతిభాపూలే, జయప్రకాశ్ నారాయణ్‌ల విగ్రహాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. గురువారంతో నామినేషన్లకు గడువు ముగిసింది. శుక్రవారం వాటి పరిశీలన ఉంటుంది.

**రాజ్యాంగ పరిరక్షణకు కృషి: జస్టిస్ సుదర్శన్‌రెడ్డి**

ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నట్లు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. -మిగతా 2లో

## ఏపీలో ఈ నెల 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...

- ఏపీలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం
- ఈ నెల 25వ తేదీన కార్యక్రమం ప్రారంభం
- తొలి దశలో 9 జిల్లాలకే పరిమితం
- విజయనగరం, విశాఖ, ఎన్టీఆర్, తిరుపతి జిల్లాల్లో పంపిణీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 22)

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నెల 25వ తేదీన తొలి విడతగా -మిగతా 2లో

## ఏపీ లిక్కర్ స్కామ్... మాజీ డిప్యూటీ సీఎంను సుదీర్ఘంగా ప్రశ్నించిన సిట్

- వైసీపీ హయాంలో ఎక్సైజ్ మంత్రిగా పనిచేసిన నారాయణస్వామి
- పుత్తూరులోని ఆయన నివాసంలో సిట్ విచారణ
- సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానన్న మాజీ డిప్యూటీ సీఎం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 22)

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో దర్యాప్తును సిట్ ముమ్మరం చేసింది. దర్యాప్తులో భాగంగా మాజీ డిప్యూటీ సీఎం, వైసీపీ నేత నారాయణస్వామిని సిట్ విచారించింది. చిత్తూరు జిల్లా పుత్తూరులోని ఆయన నివాసంలో సుమారు ఆరు గంటల పాటు సిట్ అధికారులు ఆయన్ను ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా నారాయణస్వామి పనిచేసిన నేపథ్యంలో, అప్పటి మద్యం విధానంలో చేపట్టిన మార్పులపై అధికారులు కీలక వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. వైసీపీ ప్రభుత్వ -మిగతా 2లో

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై అమిత్ షా తీవ్ర వ్యాఖ్యలు

- ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ వేడెక్కిన రాజకీయాలు
- జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి మద్దతిచ్చారని అమిత్ షా తీవ్ర ఆరోపణ
- ఆయన ఇచ్చిన సల్వా జుడుం తీర్పు వల్లే నక్సలిజం పెరిగిందని వెల్లడి
- ఆ తీర్పు లేకపోతే 2020 నాటికే నక్సలిజం అంతమయ్యేదని వ్యాఖ్య



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 22)

సుప్రీంకోర్టు వేదికను కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందని విమర్శ ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ రాజకీయాలు వేడెక్కాయి. విపక్ష ఇండియా కూటమి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంచలన ఆరోపణలు చేశారు. సుదర్శన్ రెడ్డి తన తీర్పు ద్వారా నక్సలిజానికి పరోక్షంగా ఊతమిచ్చారని, ఆయన నక్సలిజం మద్దతుదారు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.శుక్రవారం ఢిల్లీలో జరిగిన మనోరమ న్యూస్ కాన్‌క్లేవ్‌లో అమిత్ షా మాట్లాడుతూ, "జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి సహకరించిన వ్యక్తి. ఆయన ఇచ్చిన సల్వా జుడుం తీర్పు వల్లే దేశంలో నక్సల్ ఉగ్రవాదం ఏళ్లపాటు కొనసాగింది. ఒకవేళ ఆ తీర్పు -మిగతా 2లో

## శిక్షణా కార్యక్రమాల పేరుతో టీచర్ల సమయం వృథా చేయొద్దు: మంత్రి లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 22)

తల్లికి వందనం పెండింగ్ దరఖాస్తులను ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆమోదించారు. విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన మంత్రి లోకేశ్.. తల్లికి వందనం పెండింగ్ నిధులు రూ.325 కోట్లు



విడుదలకు ఆమోదం తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక నుంచి ఏటా డీఎస్సీ ప్రకటించి ఖాళీలు భర్తీ చేయనున్నట్టు తెలిపారు. శిక్షణా కార్యక్రమాల పేరుతో టీచర్ల సమయం వృథా చేయవద్దని సూచించారు. మెరుగైన ఫలితాలు వచ్చేలా చూసే బాధ్యత అధికారులు, టీచర్లదేనని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల విధానాలు స్టడీ చేసి ఉత్తమ ప్రీస్కూల్ పాలసీ సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో సైన్స్, స్పోర్ట్స్ ఫేర్‌లు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## 50 గంటల అరెస్ట్‌తో ఉద్యోగాలే పోతుంటే.. పీఎం, సీఎంలకు ఊరటా?: ప్రధాని మోదీ

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 22)

తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. "కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం -మిగతా 2లో



## అమరావతిని ఆపాలని చూస్తే.. ప్రజలే ఛీ కొడతారు : మంత్రి నారాయణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 22)

కొండవీటి వాగు వద్ద సమస్య ఏంటో తెలుసుకోకుండా దుష్ప్రచారం చేశారని మంత్రి నారాయణ మండిపడ్డారు. రాజధానిలో నీరుకొండ వద్ద కొండవీటి వాగును శుక్రవారం ఆయన పరిశీలించారు. వెస్ట్ బైపాస్ బ్రిడ్జి కింద వాగు.. ప్రవాహానికి 25 అడుగుల లోతులో ఉండాలని అయితే, పూర్తిగా మట్టితో నిండిపోవడంతో నీళ్లు వెనక్కి వచ్చాయని చెప్పారు. అధికారులు స్పందించి రోడ్డుకు గండికొట్టి నీటిని బయటకు పంపించారని చెప్పారు.



"నిజాలు తెలుసుకోకుండా పనిగట్టుకొని దుష్ప్రచారం చేయడం సరికాదు. అమరావతిలో ఎంత వరద వచ్చినా ఇబ్బంది లేకుండా నెదర్లాండ్స్ వాళ్లు డిజైన్ చేశారు. రాజధాని పనులు జరుగుతుండటంతో ఇలా జరిగింది. ఒక కంపెనీ వాళ్లు తమ ఆఫీసుకు వెళ్లేందుకు వాగుమీద రోడ్డు వేసేశారు. వర్షాలకు ముందు మట్టి తొలగించి ఉంటే సమస్య ఉండేది కాదు. రోడ్డుకు గండి పెట్టిన 24 గంటల్లోనే మొత్తం నీళ్లు వెళ్లిపోయాయి. అమరావతిని ఆపాలని చూస్తే ప్రజలే ఛీ కొడతారు." అని నారాయణ అన్నారు.

## భూమన కరుణాకర్ రెడ్డి త్వరలో జైలుకెళ్లడం ఖాయం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 22)

భూమన కరుణాకర్ రెడ్డి అక్రమంగా రూ.కోట్లు సంపాదించారని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ విమర్శించారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తప్పు చేసిన భూమన ఎక్కడికీ తప్పించుకోలేరన్నారు. ఆయన్ను చట్టం ముందు దోషిగా నిలబెడతామని చెప్పారు. "భూమన కరుణాకర్ రెడ్డి త్వరలో జైలుకెళ్లడం ఖాయం. తితిదే ఛైర్మన్‌గా ఉన్న -మిగతా 2లో



# ఎస్సీ, ఎస్టీ ప్రతిభవంతుల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటాం

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 22)

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ప్రతిభవంతుల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ఎస్సీ, ఎస్టీ, విభిన్న ప్రతిభావంతుల కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెరిఫికేషన్‌లో తొలగించిన వికలాంగుల పింఛన్ దారులకు మరో అవకాశం కల్పిస్తామన్నారు. విన్న ప్రతిభావంతులు పెన్షన్ల కొరకు మండల ఎంపీడిఓలు,మున్సిపల్ కమిషనర్ల దగ్గర అప్పీల్ చేసుకో వచ్చున్నారు.విభిన్న ప్రతిభావంతులకు తిరిగి వెరిఫికేషన్ ద్వారా పింఛన్లు మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధామాధవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వ ర్రావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితిలోని వైజ్ఞానిక అంశాలపై అవగాహన



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 22)

వినాయక చవితి పండుగ సందర్భంగా నిర్వహించే పూజా కార్యక్రమంలోని వైజ్ఞానిక అంశాలను సంస్కృత అధ్యాపకుడు కె.వి.రమణారెడ్డి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించి, అవగాహన కలిగించారు. 9వ తరగతి సంస్కృత పాఠ్యపుస్తకంలోని "గణేశ చతుర్థ్యాః వైజ్ఞానికతా" అను పాఠ్యాంశ బోధనలో భాగంగా శుక్రవారం క్షేత్ర పర్యటన చేసి, మొక్కల నుండి ఇరవై ఒక్క రకాల పత్రాలను సేకరించి ఏకవింశతి పత్రపూజా విశేషాలను,సదరు పత్రాలలోని ఔషధ గుణాల రహస్యాలను విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు.వినాయక వ్రతకల్పములో ఈ పూజ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుందని, ఏకవింశతి పత్రాలైన మాచి,బిల్వ, దర్భ,దత్తూర, బ్రహ్మదండి,తులసి,జామ,అరటి, చెరుకు,కనకాంబర, చంపక, అశ్వద్ధ,వట, అక్రూట్, జిల్లేడు, మామిడి,తామర, బాదం,దానిమ్మ, కరంజ, వాసపత్రాలన్నింటిలో అనేక ఔషధగుణాలు కలిగివుంటాయనీ,ఆయా కాలాలలో వచ్చే రోగాలను కాలానుగుణంగా నయం చేయడం ఈ పత్రాల ప్రత్యేకతనీ. గణనాథుని పూజలో భాగంగా మన పూర్వికులు 21 రకాల పత్రాలలోని ఔషధ గుణాలను మనకు పరిచయం చేసినట్లు విద్యార్థులకు వివరించారు.

మొదటి పేజీ తరువాయి

# నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ..

కింద ఈ నిధులను కేటాయించాలని చంద్రబాబు తన వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో ఇదే పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు రూ.2,010 కోట్లు మంజూరైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిలిచిపోయిన ప్రాజెక్టులను తిరిగి ప్రారంభించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ఈ అదనపు నిధులు అత్యవసరమని ఆయన వివరించినట్లు తెలిసింది.

ఈ ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రంలో చేపట్టబోయే పలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర సహకారం ఎంతో కీలకమని ఆయన ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

ఈ సమావేశంలో చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకుజస్టిస్ సుదర్శన్‌రెడ్డి నామినేషన్ దాఖలు

ఉపరాష్ట్రపతి ఎన్నికలకు నామినేషన్ దాఖలు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'ప్రతి పౌరుడి గౌరవ మర్యాదలు, రాజ్యాంగ విలువల పరిరక్షణ, భిన్నత్వంలో ఏకత్వంలోనే ఈ దేశ నిజమైన బలం దాగి ఉందని విశ్వసిస్తున్నాను. ఈ ఎన్నిక కేవలం ఒక వ్యక్తిది కాదు. మన జాతి నిర్మాతలు కలలుగన్న భారత్ ఆలోచనను పునరుద్ధాటించడమే దీని ప్రధాన లక్ష్యం. ఉపరాష్ట్రపతి పార్లమెంటు ప్రజాస్వామ్య అత్యున్నత సంప్రదాయాలను రక్షించే బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది. నేను ఎన్నికైతే నిష్పక్షపాతంగా, గౌరవ పూర్వకంగా, సభాసంప్రదాయాలకు అనుగుణంగా, చర్చలకు ప్రాధాన్యమిస్తూ విధులు నిర్వహిస్తాన'ని ఆయన తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విపక్షాల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతిస్తున్నట్లు ఆమ్ ఆర్మీ పార్టీ నేత కేజ్రీవాల్ ప్రకటించారు.

కొత్త పార్లమెంటు భవనంలో ఇదే తొలి ఎన్నిక

కొత్త పార్లమెంటు భవనంలో తొలిసారి పోలింగ్ జరుగనుంది. 2022 వరకు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలన్నీ పాత పార్లమెంటు భవనంలోనే జరిగాయి. కొత్త పార్లమెంటు భవనం 2023 మే 28న ప్రారంభమైంది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ అందులో జరిగే తొలి పోలింగ్ కానుంది. ఉపరాష్ట్రపతి ఎన్నికల పరిశీలకులుగా మరో ఇద్దరు అధికారులను నియమించినట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

# ఏపీలో ఈ నెల 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...

తొమ్మిది జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ వివరాలను తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఈ కార్యక్రమాన్ని మొదటి దశలో కొన్ని ఎంపిక చేసిన జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ జాబితాలో ఉత్తరాంధ్రకు చెందిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఎన్టీఆర్, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కూడా స్మార్ట్ కార్డుల పంపిణీని చేపట్టనున్నట్లు మంత్రి వివరించారు.

రాబోయే రోజుల్లో మిగిలిన జిల్లాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కొత్త స్మార్ట్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

# ఏపీ లిక్కర్ స్కామ్... మాజీ డిప్యూటీ సీఎంను సుదీర్ఘంగా ప్రశ్నించిన సిట్

హయాంలో మద్యం కొనుగోళ్లకు సంబంధించి ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి, దాని స్థానంలో మాన్యువల్ పద్ధతిని ప్రవేశపెట్టడం వెనుక ఉన్న కారణాలపై అధికారులు ప్రధానంగా దృష్టి సారించినట్లు సమాచారం. ఈ సుదీర్ఘ విచారణ అనంతరం నారాయణస్వామి మీడియాతో మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలకు తాను పూర్తి సమాధానాలు ఇచ్చానని ఆయన తెలిపారు. విచారణకు ఎప్పుడు పిలిచినా సంపూర్ణంగా సహకరిస్తానని అధికారులకు స్పష్టం చేసినట్లు చెప్పారు. "సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం ఇచ్చాను. మరోసారి విచారణకు రావాలని అధికారులు నోటీసు ఇచ్చారు" అని నారాయణస్వామి పేర్కొన్నారు.

# 50 గంటల అరెస్ట్‌తో ఉద్యోగాలే పోతుంటే.. పీఎం, సీఎంలకు ఊరటా?: ప్రధాని మోదీ

మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం?" అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు.

తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై అమిత్ షా తీవ్ర వ్యాఖ్యలు

రాకపోయి ఉంటే, 2020 నాటికే నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేవాళ్లం," అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వామపక్షాల ఒత్తిడికి తలొగ్గి ఇలాంటి వ్యక్తిని అభ్యర్థిగా నిలబెట్టిందని, సుప్రీంకోర్టు వంటి పవిత్రమైన వేదికను దుర్వినియోగం చేసిందని ఆయన విమర్శించారు.

ఏమిటీ సల్వా జుడుం తీర్పు?

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులను ఎదుర్కోవడానికి 2005లో అప్పటి ప్రభుత్వం గిరిజన యువతతో 'సల్వా జుడుం' పేరుతో ఒక పౌర సైన్యాన్ని ఏర్పాటు చేసింది. వీరికి ఆయుధ శిక్షణ ఇచ్చి స్పెషల్ పోలీస్ ఆఫీసర్లుగా నియమించింది. అయితే, ఈ దళంపై మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం 2011లో చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. పౌరులకు ఆయుధాలిచ్చి ప్రభుత్వమే హింసను ప్రోత్సహించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేస్తూ సల్వా జుడుంను రద్దు చేసింది.

కాగా, అధికార ఎన్డీఏ కూటమి తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఆయన తమిళనాడుకు చెందిన సీనియర్ బీజేపీ నేత.

# భూమన కరుణాకర్ రెడ్డి త్వరలో జైలుకెళ్లడం ఖాయం

సమయంలో తితిదేలో రూ.1233 కోట్ల కాంట్రాక్టులు ఇచ్చి కమీషన్లు నొక్కేశారు. ఆయన అవినీతిని త్వరలోనే బయటపెడతాం. రూ.కోట్ల విలువైన ఆస్తులు ఎలా సంపాదించారో ప్రజలకు చెప్పాలి. బీఆర్ నాయుడు కష్టంతో పైకొచ్చిన వ్యక్తి. ఆయన జీవితం తెరిచిన పుస్తకం. ఆయన్ను విమర్శించే అర్హత భూమనకు లేదు" అని విజయ్‌కుమార్ అన్నారు.

# కార్యకర్తలా కష్టపడ్డ నాయకుడు కంచర్ల వీరయ్య కుటుంబానికి అండగా వైసీపీ

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఆగస్టు 22)

కంచర్ల వీరయ్య అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఇప్పటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వరకు నీతి నిజాయితీకు పేరొందిన వ్యక్తి పార్టీలకు అతీతంగా నిజాయితీకి మారుపేరుల ఒక సామాన్య కార్యకర్తల కష్టపడిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది ఒక కంచర్ల వీరయ్య అని వైసీపీ మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు అన్నారు. కంచర్ల వీరయ్య మూడవ వర్ధంతి వేడుకలు కంచర్ల ధినేష్. కంచర్ల ఏడుకొండలు ఆద్వర్యంలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మండలంలోని ముఖ్య నాయకులతో కలసి వీరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దోమకాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వీరయ్య బ్రతికి ఉన్న కాలంలో పార్టీకి ఎన్నో సేవలు చేసి పార్టీని ముందుకు నడిపించారని ఆయన కొనియాడారు. అలాంటి కల్మషం లేని నాయకుడు ఈ పార్టీలో ఉండడు ఉండబోడని అటువంటి నాయకుడిని మనం కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. ఇంకా పార్టీకోసం ఆయన చేసిన ఎన్నెన్నోకార్యక్రమాలను గుర్తుచేస్తూ ఆయన కంటతడిపెట్టారు. అంతేకాకుండా పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరితో చిన్న పెద్ద తేడా లేకుండా మమేకమై అందర్నీ కలుపుకొని పోయే మనస్తత్వం ఉన్న గొప్ప నాయకుడు కంచర్ల వీరయ్యే అని ఆయన అన్నారు.

అయినా ఆయన లేనప్పటికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లప్పుడూ తోడునీడగా ఉంటదని ఆయన అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ కొర్లకుంట జానకి రఘు మాట్లాడుతూ వీరయ్య పార్టీలో చాలా చురుగ్గా ఉండేవాడని పార్టీ కార్యక్రమాల్లో ఎటువంటి సాకులు చెప్పకుండా పాల్గొనేవాడని పార్టీ అంటే తన ప్రాణాన్ని సహితం లెక్కచేయకుండా ముందుకు వెళ్లేవాడని ఆయన అన్నారు. అటువంటి మంచి నాయకుడు ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు.







వీరయ్య వర్ధంతి వేడుకలలో సర్పంచ్ సత్తిరెడ్డి ఫైర్

గతంలో వీరయ్యతో ఉన్న కొందరు స్వార్థపు నాయకులు వల్ల వీరయ్య మృతి చెందటం చాలా బాధాకరమన్నారు. అలాంటి మంచి నాయకుడిని కుట్రల కుతంత్రాలతో మానసికంగా హింసించడం వల్లనే ఇంతటి దారుణం జరిగిందని అన్నారు. ఇటువంటి మంచి నాయకున్ని నమ్మించి ఎన్నో ప్రలోభాలకు గురిచేసి వెన్నుపోటు పొడవడం సరికాదని ఆయన ఘాటుగా హెచ్చరించారు. ఇకనైనా అటువంటి అటువంటి స్వార్థపు మనస్తత్వాలను పక్కనపెట్టి పార్టీలో నిస్వార్థంతో పనిచేయాలని ఆయన అన్నారు. కంచర్ల వీరయ్య లాంటి మంచి నాయకుడిని కుట్రపు రాజకీయాలతో ఆయనను దెబ్బతీశారని అటువంటి వారిని దేవుడు ఎప్పటికైనా క్షమించడని ముందు రోజుల్లో వారు భారీ మూల్యం చెల్లిస్తారని ఆయన ఘాటుగా హెచ్చరించారు. ఇప్పటికైనా అటువంటి స్వార్థపు ఆలోచనలను కుట్రపు రాజకీయాలను మానుకొని పార్టీ కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు,వైపాలెం మండల పార్టీ అధ్యక్షుడు ఏకుల ముసలారెడ్డి, భూమిరెడ్డి సుబ్బారెడ్డి, కొర్లకుంట జానకి రఘు, చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణరెడ్డి, నాయుడుపాలెం సర్పంచ్ ఆవుల కోటి వీరారెడ్డి, మల్లపాలెం సర్పంచ్ ఆవుల రమణారెడ్డి, లింగంగుంట్ల ప్రసాద్, నీలం దానియేలు, కుడుముల కాశయ్య, పట్టణ అధ్యక్షుడు ఖాసిం వలి, ఈసుబ్, గంగరాజు, బాజీ, మండలంలోని వీరయ్య అభిమానులు, నాయకులు, పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# జిల్లాకు చెడ్డ పేరు వస్తుంది....సిగ్గుగా లేదా?

### క్షేత్రస్థాయి పర్యవేక్షించకుండా ఏం చేస్తున్నట్లు
### పద్ధతి మార్చుకోకపోతే ప్రభుత్వానికి సరెండర్ చేస్తా
### వైద్యశాఖ అధికారుల పై కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)**

పై నుంచి పట్టించుకునే వారు లేరు.... కింద స్థాయిలో పనిచేసే వారు లేరు అన్నట్లుగా ఉంది పరిస్థితి. మీ నిర్లక్ష్యం వల్ల జిల్లాకు చెడ్డ పేరు వస్తుంది. సిగ్గుగా లేదా..?. ఉన్నత స్థాయిలో ఉన్న మీరు క్షేత్రస్థాయి పరిస్థితిని పర్యవేక్షించకుండా ఏమి చేస్తున్నట్లు?. పద్ధతి మార్చుకోకపోతే ప్రభుత్వానికి మిమ్ములను సరెండర్ చేస్తాను... అని వైద్య శాఖ ఉన్నతాధికారులను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా హెచ్చరించారు. వైద్యశాఖలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులతో శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఒంగోలు, మార్కాపురం జిజిహెచ్, మాతాశిశు ఆసుపత్రితో పాటు జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోని మౌలిక సదుపాయాలు, అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది - ఖాళీలు, వైద్య సంబంధ భవన నిర్మాణాలపై కలెక్టర్ సమీక్షించారు. డెలివరీ, సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాల కేసుల నమోదు తదితర వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఆయా కేసుల చికిత్సకు అవసరమైన మందులను పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉంచడంతో పాటు ప్రైవేటు ఆసుపత్రులలో వైరల్ జ్వరాల కేసులు నమోదు అయితే ఆ వివరాలను ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి కచ్చితంగా తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. వైరల్ జ్వరాలను గుర్తించడంలో క్షేత్రస్థాయిలో ఆశాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆమె స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గాడిలో పడుతున్నాయని, సెకండరీ లెవెల్ ఆస్పత్రులలో నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. " మీ పరిధిలోని ఆసుపత్రులపై దృష్టి సారిస్తున్నారా... లేదా..?. హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీలను నియమించరా..? కనీసం సమీక్షా సమావేశానికి వచ్చేటప్పుడు కూడా నివేదికలు సమగ్రంగా తయారు చేసుకుని రారా ..? " అని డిసిహెచ్ఎస్ శ్రీనివాస నాయక్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. " మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రిని గత నెలలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రితో కలిసి తాను తనిఖీ చేసినప్పుడు చర్చకు వచ్చిన సమస్యల పరిష్కారానికి మీరేమి చర్యలు తీసుకున్నారు ..? నాకు రిపోర్టు పంపించాలని చెప్పాను కదా.! ఎందుకు పంపించలేదు..? మీ స్థాయిలో మీరు చెయ్యరు .. నేను చెప్పిన పనీ చేయరా..!?".. అని మార్కాపురం ప్రభుత్వాసుపత్రి సూపరింటెడెంటు రామచంద్ర రావును కలెక్టర్ ప్రశ్నించారు. కీలకమైన శాఖలోని ఉన్నతాధికారుల్లో ఇంత నిర్లక్ష్య ధోరణి ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా విభాగాల ఉన్నతాధికారులు అందరూ తమ పరిధిలోని ఆసుపత్రులపై మరింతగా దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య సేవలపై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ప్రభుత్వం అభిప్రాయాలు సేకరిస్తున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. రోగులతో ప్రవర్తించే తీరుపై ఆసుపత్రి లోని వైద్యులకు, సిబ్బంది అందరికీ అవగాహన కల్పించాలని అధికారులకు చెప్పారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తేలికగా తీసుకోవద్దని, క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఒంగోలు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ మాణిక్యరావు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల సూపరింటెండెంట్లు, ఏపీఎంఎస్ ఐడిసి అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్వోలు, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

# భూగర్భ జల మట్టం జిల్లాలో మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 22)**



భూగర్భ జల మట్టం జిల్లాలో మరింత పెరిగేలా అధికారులు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. జల వనరులు, భూగర్భ జలశాఖ అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో ఆయన సమావేశం నిర్వహించారు. కోస్తా జిల్లాలోనూ భూగర్భ జలమట్టం తగ్గుముఖం పట్టడం పర్యావరణానికి మంచిది కాదని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం కృష్ణానది నుంచి కాల్వలన్నింటిలో నీరు విస్తృతంగా ప్రవహిస్తున్నందున చెరువులను పూర్తిగా నింపాలన్నారు. ఏడాదిలోగా చెరువులు, పంట కాల్వల కట్టలు భలోపేతం చేయాలన్నారు. అలాగే పూడికతీత పనులు వేగంగా చేయాలన్నారు. పంట కాల్వలపై చెక్ డ్యామ్ లు నిర్మించడం ద్వారా భూగర్భ జలాలను పెంచవచ్చన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని కొండల అంచుల వద్ద ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, పంట కుంటలు విస్తృతంగా నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పథకం నిధులను అనుసంధానిస్తూ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గ్రానైట్ క్వారీలు, మట్టి, కంకర తవ్వకాల ప్రభావంతో పర్యావరణం సమతుల్యత కోల్పోయి భూగర్భ జలాలు అడుగంటుతున్నాయన్నారు. వాటిని పెంచడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. పర్చూరు, చీరాల నియోజకవర్గంలోని మండలాలలో పంట కాల్వల మధ్యలో బోర్లు వేసి భూగర్భ జలాలు పెరగడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కృష్ణానది పరివాహక ప్రాంతమైన కొల్లూరు మండలంలోనూ భూగర్భ జలమట్టం తగ్గడంపై ఆరా తీశారు. ఇసుక తవ్వకాలతో భూగర్భ (తరువాయి 4లో...)

# మాజీమంత్రి శిద్దా నివాసంలో వైభవంగా వరలక్ష్మి వ్రత వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)**



శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా ఒంగోలు లోని వారి నివాసంలో రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి, ఆధ్వర్యంలో శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలు వైభవంగా నిర్వహించారు. వరలక్ష్మి వ్రతం పునస్కరించుకొని లక్ష్మీదేవిని శ్రీ వరలక్ష్మి దేవిగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. శిద్దా లక్ష్మి పద్మావతి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని బంగారు ఆభరణాల అలంకారంలో సాక్ష్యాత్తూ వరాలిచ్చే వరలక్ష్మి మాతగా భక్తులకు దర్శనం భాగ్యం కలిగించారు. వేద పండితులు నేలబోట్ల రామకృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో శిద్దా రాఘవరావు లక్ష్మీ పద్మావతి దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, మన్యం సునీత, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీమతి పద్మావతి అమ్మవారికి పసుపు కుంకుమ, స్వర్ణ ఆభరణాలు, పట్టు చీర, కలువ పుష్పాలు, కదంబ





పుష్పాలు, సమర్పించారు. శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలకు మహిళలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి దర్శనం చేసుకున్నారు. లక్ష్మీ పద్మావతి ఆధ్వర్యంలో భక్తులు ఆలపించిన అమ్మవారి భక్తి పాటలతో శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం శ్రీ వరలక్ష్మి వ్రతానికి విచ్చేసిన ముత్తైదువులకు శిద్దా లక్ష్మీ పద్మావతి వారి కోడలు శిద్దా శృతి, కుమార్తె మన్యం సునీత, మనవరాలు శిద్దా ఆరాధ్య స్వయంగా అమ్మవారి తీర్థప్రసాదాలు,



# జిల్లాలో సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)**

ఈ ఖరీఫ్ సీజన్లో జిల్లాలో సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని, ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడికి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ తో కలసి అన్నీ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో ఎరువుల సరఫరా, నిల్వలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎరువులకు ఎటువంటి కొరత లేకుండా ఈ సాగుకు సరిపడా ఎరువులను అన్ని జిల్లాల్లోనూ రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. రైతులందరికీ ఎరువులు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎరువుల కృత్రిమ సృష్టించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగాన్ని అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలని, మోతాదుకు మించి ఎరువుల వినియోగం జరగకుండా వ్యవసాయ శాఖ సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. ఎరువుల అక్రమ రవాణాను నివారించుటకు అంతర జిల్లా మరియు అంతర రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద కఠినమైన నిఘా ఏర్పాటు చేయాలని, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ సీజన్ కు అవసరమైన ఎరువులు, డిఏపి నిల్వలు ఉన్నాయని, ఎటువంటి కొరతా లేదని, ఈ విషయాన్నీ గ్రామ స్థాయిలోని వ్యవసాయాధికారులు రైతులకు తెలియజేస్తున్నారని మంత్రికి వివరించారు. జిల్లాలో ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అక్రమంగా నిల్వ ఉంచే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని, అంతేకాక ఎవరైనా డీలర్లు ఎరువులను బ్లాక్ మార్కెటింగ్ చేసినా, అధిక ధరలకు అమ్మినా వారిపై కేసులు నమోదు చేస్తున్నామని జిల్లా కలెక్టర్, మంత్రికి తెలియజేసారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లను అప్పగించిన ఎస్ఐ సంపత్ కుమార్



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఆగస్టు 22)

పుల్లలచెరువు మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని మండల కేంద్రానికి చెందిన వ్యక్తులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను శుక్రవారం బాధితులకు అందజేసినట్లు ఎస్సై ఎల్ సంపత్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కొన్ని రోజుల క్రితం వారి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారి మొబైల్ ఫోన్ ను గుర్తించి దాన్ని స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. ఈ విషయమై ఎస్ఐ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఎస్పీ ఎ ఆర్ దామోదర్ పర్యవేక్షణలో పుల్లలచెరువు మండలంలో సెల్ ఫోన్ లు పోగొట్టుకున్న బాధితుల యొక్క సెల్ ఫోన్ లను ఆధునిక సాంకేతికతను ఉపయోగించి సెల్ ఫోన్ లు గుర్తించి, తీసుకు వచ్చి పోగొట్టుకున్న బాధితుల కి అప్పగించడమైదని పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపారు. ఇంక ఎవరైనా సెల్ పోన్ పోగొట్టుకున్నట్లయితే వివరాలను సీఈఐఅర్ ఫోర్టల్ నమోదు చేస్తే ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్ లో అందించాలని ఎస్సై సంపత్ కుమార్ కోరారు. మొబైల్ ఫోన్లు తిరిగి వారి చేతికి వచ్చినందుకు సంతోషంగా ఉందని బాధితులు చెప్పారు. మొబైల్ ఫోన్లను ఎస్ఐ చేతుల మీదుగా తీసుకోవడంతో వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## పంచాయతీల అభివృద్ధిపై సమీక్ష





(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 22)

కొండపి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో టిఐపై పంచాయితీ అడ్వాన్స్ ఇంప్రూమెంట్ ఒక్కరోజు ట్రైనింగ్ లో భాగంగా కొండపి కార్యాలయంలో పంచాయతీని ఎలా అభివృద్ధి చేయాలి, పంచాయతీలకుఎలా నిధులు సమకూర్చాలి అనే అంశాలపై ఇంచార్జ్ ఎంపీడీవో రామకృష్ణ మండల పరిధిలోని అన్ని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు ఇరిగేషన్ అగ్రికల్చర్ , అన్ని శాఖల ప్రభుత్వాధికారులు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పాల్గొన్నారు.

## జార్జ్ ఫార్మసీ కళాశాలలో 21వ గ్రాడ్యుయేషన్ డే




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 22)

జార్జ్ ఫార్మసీ కళాశాలలో 21వ గ్రాడ్యుయేషన్ డేను శుక్రవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమానికి ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ హరిబాబు ముఖ్య అతిథిగా విచ్చేసారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన గ్రాడ్యుయేషన్ డే ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, విద్యార్థులు మంచి పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని, సమాజంలో బాధ్యతాయుత పాత్ర పోషిస్తూ భవిష్యత్తు ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ కూడా విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ, ఫార్మసీ రంగంలో గ్రాడ్యుయేషన్ తర్వాత ఎదురయ్యే ఉద్యోగ అవకాశాలను వివరించారు. అలాగే అధ్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి భవిష్యత్తు అడుగు ముందుకై ధైర్యం కలిగించారు. విద్యార్థులు తమ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుని సంతోషం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ దేశ ప్రసన్నకుమార్, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# మాజీమంత్రి శిద్దా నివాసంలో వైభవంగా వరలక్ష్మి వ్రత వేడుకలు







పసుపు కుంకుమలు ముత్తైదువులకు అందచేసారు. వేద పండితులు శిద్దా రాఘవరావు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులకు, మన్యం సునీతలకు వేద ఆశీర్వదాలు,తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సతీమణి దామచర్ల నాగ సత్యలత, శిద్దా కుటుంబ సభ్యులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఒంగోలు, చీమకుర్తి, దర్శికి చెందిన వాసవి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ నియామకాలలో ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన విధానాన్ని ఉపసంహరించుకోవాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

ఉపాధ్యాయ నియమకాల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన విధానాలను ఉపసంహరించుకోవాలని, డీఎస్సీ మెరిట్ లిస్టు, జిల్లాల వారీగా కటాఫ్ ప్రకటించిన తర్వాతనే సెలెక్ట్ అయినా ఫైనల్ లిస్ట్ విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ )రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం నాడు ఒంగోలులోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో ఎస్.. కిరణ్ కుమార్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 16,413 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ ప్రక్రియను నిర్వహించింది. ఇటీవలే డీఎస్సీ ఫలితాలను వెల్లడించింది. గతంలో డీఎస్సీ ఫలితాలు విడుదల చేసిన తర్వాత మెరిట్ జాబితాను ఇచ్చేవారు. ఏ సబ్జెక్టులో ఏ అభ్యర్థికి ఎన్ని మార్కులు వచ్చాయో తెలిసేది. కానీ నేడు రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నూతన విధానం వల్ల అభ్యర్థులు తమ హాల్ టికెట్ తో విద్యాశాఖ ఇచ్చిన లింకు ద్వారా ఎన్ని మార్కులు వచ్చాయో తెలుసుకున్నారు. దీంతో ఏ సబ్జెక్టులో ఎవరికి ఎన్ని మార్కులు వచ్చాయి, ఎక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థులు ఎవరో తెలియడం లేదు.అర్హత పొందిన అభ్యర్థులకు వారి సెల్ ఫోన్లకు సందేశాలు వస్తాయని తెలిపారు. అభ్యర్థుల జాబితాను దాచిపెట్టి బహిర్గతం చేయకుండా ఇటువంటి విధానాలు రాష్ట్ర ప్రభుత్వం అవలంబించడం సరైనది కాదని, ఈ విధానాల వల్ల అనేక అనుమానాలు వస్తున్నాయని ,డీఎస్సీ టాపర్లు, కట్ ఆఫ్, మెరిట్ జాబితా పాత పద్ధతినే తక్షణమే అమలు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా నాయకులు పి చంద్రశేఖర్, పవన్, టి తేజ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చెడ్డ పేరు వస్తుంది....సిగ్గుగా లేదా?



## భూగర్భ జల మట్టం జిల్లాలో మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలి

జలమట్టం తగ్గుతుందని ఇంజినీరింగ్ అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వాటిని అరికడుతూనే భూగర్భ జలాలు పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. బాపట్ల పట్టణం తాగునీటి చెరువు కట్ట బలోపేతం, పూడికతీత పనులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందు కొరకు రూ.ఎనిమిది కోట్ల నిధులతో తయారుచేసిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి తక్షణమే పంపాలన్నారు. ఈ సమావేశంలో జల వనరులశాఖ ఎస్ఈ అబూతలీమ్, భూగర్భ జల శాఖ ఏడి సురేష్, డ్వామా పిడి విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు వ్యతిరేక సంతకాల సేకరణకు ప్రతిఫలంగా బ్యాగులు పంపిణ

(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగష్టు 22)

టుబాకో ఫ్రీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ కార్యక్రమంలో భాగంగా పొగాకు వినియోగం వలన కలిగే దుష్ఫలితాలను,అనర్థాలను వివరిస్తూ, గత నెలలో పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సంతకాల సేకరణకు ప్రతిఫలంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,నేషనల్ టొబాకో కంట్రోల్ ప్రోగ్రాం, నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బ్యాగులను అందజేశారు.మండలంలోని 3 క్లస్టర్ల పరిధిలో అత్యధిక సంతకాలు సేకరించిన విద్యార్థులను గుర్తించి బ్యాగులు పంపిణీ చేశామనీ, ఈ సందర్భంగా కంభం గవర్నమెంట్ హై స్కూల్ క్లస్టర్లో ఎక్కువ సంతకాలు సేకరించిన 9వ తరగతి విద్యార్థి ఖాజామియాకు బ్యాగును బహికరించినట్లు ఎంఈఓ అబ్దుల్ సత్తార్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం,విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# అధికారులు తిప్పించుకోకుండా పనులు పూర్తి చేయాలి

# ప్రజా సమస్యల పరిష్కారానికి

### ప్రజాదర్బార్ నిర్వహించిన చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 22)

నియోజకవర్గంలోని ఏ విభాగం అధికారులు అయినా తమ వద్దకు సమస్యలతో వచ్చే ప్రజల్ని మళ్లీమళ్లీ తిప్పించుకోకుండా పనులు పూర్తిచేయాలని, అప్పుడే వారిపై పెట్టుకున్న నమ్మకానికి అర్థం ఉంటుందని ప్రభుత్వచీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రతి సమస్య అధికారులు, ఉద్యోగులు వీలైనంత వరకు స్వయంగా పరిశీలించి తక్షణ పరిష్కారం చూపడం అవసరమని స్పష్టం చేశారు. వినుకొండ పట్టణం కొత్తపేటలోని తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజలు నేరుగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. వివిధ మండలాల నుంచి తరలివచ్చిన ప్రజల సమస్యల ను శ్రద్ధగా విని వారికి అండగా ఉంటామని, పరిష్కారం చూపుతామని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్, రెవెన్యూ, తాగునీటి సహా వివిధ సమస్యలపై 48 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అధికారులు జనాలతో కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేయించుకోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వేగంగా స్పందించడం వారి ప్రాథమిక బాధ్యతని గుర్తించాలని స్పష్టం చేశారు . ప్రజాదర్బార్‌కు వచ్చే అర్జీలపై తమ కార్యాలయం నుంచి కూడా ట్రాకింగ్ ఉంటుందని, వివిధ శాఖల మధ్య సమన్వయంతో చేయాల్సిన పనులపై సమీక్షలు కూడా నిర్వహిస్తునే ఉంటామన్నా రు. అది గుర్తు పెట్టుకుని పనిచేస్తే వ్యక్తిగతంగా అధికారులకు, ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందన్నారు.



# అక్షరాన్ని నిషేధిస్తే ఆగుతుందా



**ప్రజా కళలతోనే సమాజ మార్పు సాధ్యం**
**కార్పొరేట్ కళలపై ప్రజా కళలదే విజయం**
**విలువలతో కూడిన సాహిత్యానికి ఎదురు ఉండదు**
**మీడియా సమావేశంలో ప్రజా వాగ్గేయకారులు గోరేటి వెంకన్న**
**సిపిఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలంటూ**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపు**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

అక్షరాన్ని నిషేధిస్తే ఆగుతుందా, సరస్వతిని అడ్డుకునే దమ్ము ఉందా, ప్రజా సాహిత్యాన్ని నిషేధిస్తే ఆగుతుందా అని ప్రజా వాగ్గేయకారులు, కవి, రచయిత, గాయకులు గోరేటి వెంకన్న అన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని ఒంగోలులోని సివియన్ రీడింగ్ రూమ్ హాలులో ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళ మహొత్సవానికి గోరేటి వెంకన్న ముఖ్యఅతిథిగా శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎంసీఏ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గోరేటి వెంకన్న మాట్లాడుతూ కళలు, సాంకేతికత, పెట్టుబడి ఇది మూడు కలవకూడదన్నారు. కళ అనేది అంతర్లీనంగా ఉండటం కోసం, శ్రమ దగ్గర ఉండటం, ప్రజలను ఆలోచింపజేసేలా, ఆనందింప చేసేలా ఉండాలన్నారు. వీటికి అతీతంగా ప్రస్తుతం ప్రజలను భయపెట్టడం కోసం, వ్యసన పరులుగా మార్చడం కోసం, ప్రజలలోని మానవ స్వభావంలోని వికృతత్వాన్ని పెంచడం కోసం వినియోగిస్తున్నారన్నారు. అయితే నేటి సినిమాలు బూతు సాహిత్యంతో నిండుకొని, ఇవే అసలైన కళలు అన్న తీరుగా భ్రమింప చేస్తున్నాయన్నారు. అయితే సినిమా చాలా గొప్పదని, అదే సినీ రంగంలో తమన్ బోస్, సత్యజిత్ రే, హృతిక్ ఘటక్ వంటి గొప్ప కళాకారులు, దర్శకులు ఉన్నారని పేర్కొన్నారు. అయితే నేటి సినిమా వికృతం,, భయానకం, రాచరికం తో కూడిన హింసా సంస్కృతిని పెంచి పోషిస్తుందన్నారు. అయితే నేటికీ ప్రజా కళలకు, జానపదాలకు, పౌరాణిక సాహిత్యానికి ఇటువంటి ఆదరణ తగ్గలేదన్నారు. చీమకుర్తి నాగేశ్వరరావు, రజనీ భాయ్, ఏవి సుబ్బారావు వంటి వారి కళలకు నేటికీ ప్రాచుర్యం ఉందన్నారు. ప్రస్తుతం మార్కెట్ కళ లు ఆధిపత్యం సాధిస్తున్నట్లు కనిపిస్తున్నప్పటికీ, ప్రజా కళలకు వన్నె తగ్గలేదన్నారు. విలువలతో కూడిన, మంచి సాహిత్యం కలిగిన, ప్రజలను చైతన్య పరిచే కళలను ప్రజలు ఆదరిస్తుంటారన్నారు. అన్నమాచార్యులు, త్యాగయ్య, మంగళపల్లి బాలమురళీకృష్ణ లాంటి వారి సాహిత్యానికి ఎల్లప్పుడూ ఆదరణ కొనసాగుతుందన్నారు. అక్షరాన్ని నిషేధించే దమ్ము ఎవరికీ లేదన్నారు. సరస్వతిని ఎవరన్నా బంధించగలరా అని ప్రశ్నించారు. నిషేధించిన పుస్తకాలు మరింతగా ప్రజాదారణ పొందుతాయన్నారు. నిషేధం ఎల్లకాలం నిలవదు అన్నారు. ఇటీవల కాలంలో వచ్చిన రాను బొంబాయి కి రాను జానపద గీతం కోట్ల మంది ఆదరణ పొందింది అన్నారు. అలాగే గల్లీ చిన్నది, ఏం పిల్లడో వెల్దాం వస్తావా, పల్లె కన్నీరు పెడుతుందో వంటి విలువైన సాహిత్యం కలిగిన పాటలకు ప్రజాదరణ తగ్గలేదన్నారు. ఎవరు ఎన్ని వాయిద్యాలు వాయించినప్పటికీ ఫ్లూటుకున్న మాధుర్యాన్ని తొలగించగలరా అని ప్రశ్నించారు. సన్నాయి లో ఉండే కళా ఆసక్తిని తగ్గించగలరా అని ప్రశ్నించారు. ప్రజా గాయకుడు గద్దర్ నుండి నేటి అనేకమంది కళాకారుల వరకు ప్రజా గాయకులు ప్రజల ఆదరణ మన్ననలు పొందుతూనే ఉన్నారన్నారు. నిజమైన కళలకు ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. నేను ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ ఎర్రజెండా బిడ్డను అని పేర్కొన్నారు. పేదల పక్షాన చట్టసభలలో తన వాణి వినిపిస్తూనే ఉంటానన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

**నేడు మహా ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ**

మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాల పోరాట చరిత్రను పురస్కరించుకొని ఒంగోలులో నిర్వహిస్తున్న సిపిఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా గత మూడు రోజులుగా ఒంగోలులో ఒంగోలు కళా మహొత్సవాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళారూపాలను ఆయుధంగా చేసుకొని సిపిఐ అనేక ఉద్యమాలను నిర్వహించిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో యాదగిరి పాడిన బండెనక బండి కట్టి, 16 బండ్లు కట్టి వంటి పాటలు ప్రజలను ఉద్యమంలో భాగస్వామ్యం చేసింది అన్నారు. నేడు వస్తున్న అశ్లీల సాహిత్యానికి, అశ్లీల కళలకు ప్రత్యామ్నాయంగా ప్రజా కళలను ఆదరించాలని కోరుతూ ఒంగోలులో గత మూడు రోజులుగా కళాకారులు, అభ్యుదయ గీతాలతో, ఆలోచనలు రేకెత్తించి, చైతన్యపరిచే నాటికలతో, స్ఫూర్తిదాయకంగా నిలిచే నృత్యాలతో కళా ప్రదర్శనలు ఇస్తుందన్నారు. అలాగే 23వ తేదీన జరిగే భారీ ప్రజా ప్రదర్శనలో, బహిరంగ సభలో వెయ్యి మంది కళాకారులతో, 100 గొంతుకులతో, 100 పాటలతో, 100 డప్పులతో, 100 కోలాట కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బహిరంగ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ డి రాజా, తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనం నేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, సిపిఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణతో పాటుగా జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు విలువగా పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్య, రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి రామకృష్ణ, పాట వెంకన్న, శ్రీశైలం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన
# మత్తుపదార్ధాలు జీవితాలను నాశనం చేస్తాయి

**ఎస్ఐ నరసింహారావు**



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 22)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కంభం ఎస్సై నరసింహారావు కంభం గౌతమి కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడ్ టచ్ ,బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు, డయల్ 100, 112 సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా విద్యార్థినులకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు, మహిళలపై జరిగే నేరాలపై మరియు చట్టాలపై, సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ బంగారు భవిష్యత్తు కోసం ఏవిధంగా ప్రవర్తించాలనే అంశాల గురించి వివరించారు. సైబర్ నేరాల విషయంలో ఫేక్ ఎస్ఎంఎస్‌లు, ఓటిపి మోసాలు, బ్యాంకు పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, వాట్సప్ ఫేక్ లింకులు, ఫేక్ లోన్ యాప్స్, కెవైసీ మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు వంటి వాటి గురించి వివరించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపారు. కళాశాలలో విద్యార్థులకు, విద్యార్థినులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యను, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కోల్పోయే అవకాశం ఉందని గుర్తు చేశారు. క్రమశిక్షణతో చదివితే మాత్రమే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని, మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. రోడ్డు భద్రత విషయాల్లో హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం, మైనర్లు వాహనాలు నడపకూడదని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని చెప్పారు. తల్లిదండ్రులు, బంధువులు ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వెళ్లాలని చెప్పాలన్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 100, 112 కి కాల్ చేయడం ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం లో కళాశాల సిబ్బంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# ఐదు మంది
# పేకాట రాయుళ్ల అరెస్టు
# ఎస్ఐ బ్రహ్మానాయుడు

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 22)

మండలంలో పేకాట రాయుళ్ల భరతం పట్టేందుకు మండల ఎస్ఐ బ్రహ్మానాయుడు శ్రీకారం చుట్టారు. ఎంతో చాకచక్యంగా మండలంలోని బుడ్డపల్లి గ్రామ ఇలాకాలోని పొలాలలో పేకాట ఆడుతున్న ఐదు మందిని ఆయన సిబ్బందితో కలిసి వారిని పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న రూ.3,250ను సీజ్ చేసి వారిని అరెస్టు చేశారు. వీరిని త్వరలో పొదిలి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఆయన తెలిపారు. ఎస్ఐ బ్రహ్మానాయుడుతో పాటు సిబ్బంది శివ, రఘు, రఫీలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ వర్కర్‌లకు శిక్షణ



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 22)

కొండపి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆఫీసు నందుసెక్టార్ మీటింగ్లో భాగంగా అంగన్వాడి వర్కర్లకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. చిన్నపిల్లల బడిలో ఎలా చేర్చాలి పిల్లలకు నాణ్యమైన విద్యను పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతోపాటు ఆటపాటలతో పిల్లలకు విద్య నేర్పించాలని సిడిపిఓ సుశీల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విక్టోరియా రాణి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 22)

సీతారామ కళ్యాణ మండపంలో శనివారం కొండపి నియోజకవర్గ తెలుగుదేశం కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నూతన మండల కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని జరుగుమల్లి మండల పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జోనల్ ఇంచార్జి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య విచ్చేయుచున్నారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

# స్వామిత్వ సర్వేలో వేగం పెంచండి

**త్వరగా హక్కు పత్రాలు అందజేయాలి**
**కలెక్టర్ జె వెంకట మురళి**





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 22)

జిల్లాలో స్వామిత్వ సర్వేపై కలెక్టర్ జె.వెంకట మురళి శుక్రవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో డ్రోన్ సర్వే పనులను వేగవంతం చేయాలని, పూర్తయిన గ్రామాల్లో హక్కు పత్రాలను త్వరితగతిన పంపిణీ చేయాలని ఆదేశించారు. సర్వేలో తలెత్తే వివాదాలు, అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సర్వే ద్వారా ప్రజలకు తమ ఆస్తులపై స్పష్టమైన హక్కులు లభిస్తాయని, తద్వారా వారు బ్యాంకుల నుండి సులభంగా రుణాలు పొందవచ్చని కలెక్టర్ వివరించారు. పంచాయతీలకు సొంత ఆదాయాన్ని పెంచుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ కనక ప్రసాద్, బాపట్ల ఆర్డీవో గ్లోరియ, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, డీపీవో ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సముద్రతీర భద్రత గురించి చర్చ





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 22)

మండలంలోని రామాయపట్నం సీఎస్ పిఎస్ పరిధిలోని చాకిచెర్ల పెద్ద పట్టపుపాలెం గ్రామంలో డిఐజి విశాఖపట్నం రేంజ్ ఎఫ్ఎసి ఆఫ్ కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ వారి ఉత్తర్వుల మేరకు జి. శ్రీమన్నారాయణ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో మా సిబ్బంది స్టాక్ హోల్డర్స్ అయిన ఫిషర్స్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్, పంచాయతీ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ గ్రామ సర్పంచ్, కాపులు, పెద్దల సమక్షంలో శుక్రవారం ఉదయం 10:30 కు కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించి సముద్రతీర భద్రత గురించి ఈ క్రింది విషయాలు చర్చించడం జరిగింది. సముద్రంలో వేటకు వెళ్ళినప్పుడు కొత్త వ్యక్తులు లేక బోట్లు కనిపించినా, మీరు ఏవైనా ఆపదలకు గురి అయిన వెంటనే కోస్టల్ సెక్యూరిటీ టోల్ ఫ్రీ నెంబర్ 1093కి, కోస్ట్ గార్డ్ టోల్ ఫ్రీ నెంబరు 1554 కి, రామాయపట్నం సీఎస్ పిఎస్‌కి తెలియపరచాలి. బోట్స్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి మరియు బోటు పై భాగం పసుపు రంగు, క్రింది భాగం నీలిరంగు వేయవలెను. వేటకు వెళ్లేటప్పుడు లైఫ్ జాకెట్స్, లైఫ్ బాయ్స్ ని కచ్చితంగా తీసుకొని వెళ్ళవలెను. సముద్రం మార్గం ద్వారా మన దేశంలోకి టెర్రరిస్టులు, ఉగ్రవాదుల వంటి యాంటీ నేషనల్ ఎలిమెంట్ ప్రవేశించకుండా, అక్రమ రవాణా, స్మగ్లింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా నివారించడానికి, మత్స్యకారులు కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ వారికి ఎల్లప్పుడూ సహకరించాలని తెలిపారు. కడలూరు బోట్స్ సమస్య గురించి మత్స్యకారులు తెలపగా, సదరు విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తాం అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ జి శివన్నారాయణ, ఎస్ఐ పి ఈశ్వరయ్య, రామాయపట్నం సీఎస్ పిఎస్, చాకిచెర్ల పెద్దపట్టపుపాలెం సర్పంచ్ జయరాం, బ్రహ్మనాయుడు (ఎఫ్ ఎస్ ఓ ఫారెస్ట్ డిపార్ట్మెంట్), చాకిచెర్ల పెద్ద పట్టపుపాలెం సచివాలయం సిబ్బంది సిహెచ్ కళ్యాణరావు (విఎఫ్ఎ), మహేశ్వరరావు (డిజిటల్ అసిస్టెంట్), రాజేష్ (వెల్ఫేర్ అసిస్టెంట్), వంశీ యాదవ్ (జూనియర్ అసిస్టెంట్ ఎమ్మార్వో ఆఫీస్, ఉలవపాడు), తూపిలి రవి(మత్స్యకార సంక్షేమ సమితి కార్యదర్శి), గ్రామ కాపులు ఆవుల చిన గోవిందు, శ్రీనివాసులు, సాగర మిత్ర సిబ్బంది, గ్రామ పెద్దలు, రామాయపట్నం సిఎస్ పిఎస్ స్టాఫ్ పాల్గొన్నారు.

## మద్దిపాడు ప్రభుత్వ హాస్పటల్ మరమ్మతులకు రూ.50 వేలు ఆర్థిక సాయం అందించిన పియస్ఆర్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

మద్దిపాడు ప్రభుత్వ ఆసుపత్రి విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ హాస్పటల్‌లో మరమ్మతులకు మద్దిపాడు మండలం మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు ఆర్థిక సాయం అందించారు. మద్దిపాడు ప్రభుత్వ ఆస్పత్రిలో మరమ్మతుల కోసం రూ.50,000 తన సొంత డబ్బులతో ఆర్థిక సాయం అందజేశారు. ఆ డబ్బులతో ఆసుపత్రి సిబ్బంది హాస్పటల్ లో ని పలు రూములలో దెబ్బతిన్న తలుపులను, దర్వాజాలను కొత్తవి కొనుగోలు చేసి పాత వాటిని తొలగించి వాటి స్థానంలో కొత్తవి బిగించారు. ఈ సందర్భంగా హాస్పటల్ వైద్యులు, సిబ్బంది పియస్ఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలకు విరాళం అందజేసిన పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్)



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

ఒంగోలు నగరంలో జరుగుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర మహాసభలకు రూ.50 వేల విరాళం మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు అందజేసారు. విరాళాన్ని మారెళ్ళ గుంటపాలెం లోని ఆసరా ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని సిపిఐ సీనియర్ నాయకులు, ప్రజానాట్యమండలి అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసరా ఆశ్రమ సభ్యులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అందిన అర్జీలను క్షుణంగా పరిశీలించి నాణ్యతతో సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా అధికారులు, పిజిఆర్ఎస్ ఆడిట్ టీమ్ అధికారులతో సమావేశమై శాఖల వారీగా పిజిఆర్ఎస్ పై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీల పరిష్కారంపై అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని అన్నారు. పిజిఆర్ఎస్ లో అందిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీదారులకు నిర్ణీత గడువు లోపు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, సర్వే సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్, పంచాయతీ రాజ్, ఎడ్యుకేషన్, సిపిడిసిఎల్, మునిసిపల్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, దేవాదాయ తదితర శాఖలకు సంబంధించి ప్రజల నుండి వివిధ సమస్యలపై ఎక్కువ అర్జీలు వస్తున్నాయని, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజల నుండి అందిన అర్జీలను క్షుణంగా పరిశీలించి నాణ్యతతో సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిష్కరించిన అర్జీలు తిరిగి రీ ఓపెన్ కాకుండా సంబంధిత అధికారులు కరెక్ట్ ఎండార్స్మెంట్ ఇచ్చారా లేదా అని, అర్జీదారులు సంతృప్తి చెందారా లేదా అని ఆడిట్ టీమ్ కచ్చితంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్, ఆడిట్ టీమ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అందిన అర్జీలకు సంబంధించి 47,200 అర్జీలను పరిష్కరించగా, 42,487 అర్జీలను ఆడిట్ చేయడం జరిగిందని, అలాగే, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలకు సంబంధించి 16,834 అర్జీలను పరిష్కరించగా, 16,796 అర్జీలను ఆడిట్ చేయడం జరిగిందని, అలాగే రీ సర్వే కు సంబంధించి గ్రామ సభల్లో వచ్చిన అర్జీలకు సంబంధించి 8,624 అర్జీలను పరిష్కరించగా, 8,609 అర్జీలను ఆడిట్ చేయడం జరిగిందని పిజిఆర్ఎస్ నోడల్ అధికారి పివిఎస్పి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కు వివరించారు. డివిజన్ వారిగా ఏర్పాటుచేసిన ఆడిట్ టీంచే పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ పటిష్టంగా చేపట్టాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, నోడల్ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ పానకాల రావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస నాయక్, కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సెక్షన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

### నిబంధనలు ఉల్లంఘిస్తే కమిటీ వారి పై చట్టపరమైన చర్యలు

### ఎస్ఐ బ్రహ్మనాయుడు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 22)

మండలంలోని వివిధ గ్రామాల్లో ఆగస్టు27న జరుపుకోబోయే వినాయకచవితి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేయబోయే గణేష్ విగ్రహాల మందిరాల ఏర్పాటుకు కమిటీ వారైతే నేమి, భక్తులైతేనేమి, ప్రతిఒక్కరూ ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ మండల పోలీస్టేషన్లో పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించనివారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోక తప్పదని తర్లుపాడు మండల ఎస్ఐ బ్రహ్మనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సైబ్రహ్మ నాయుడు పాత్రికేయులతో మాట్లాడుతు గణేశుని ఉత్సవాల అనుమతి కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్‌శాఖ ప్రత్యేకంగా గణేష్ ఉత్సవ్ అనేవెబ్సైటును ఏర్పాటుచేశారన్నారు. కమిటీవారు, మరి ఎవరైన మండపాలును ఏర్పాటు చేసుకునేందుకు పైన తెలిపిన వెబ్సైట్ ద్వారా సింగిల్విండో పద్ధతి ప్రకారం ఆన్లైన్లో అనుమతులు పొందొచ్చన్నారు. అనుమతులుపొందడానికి ప్రభుత్వానికి ఎటువంటి రుసుములు (డబ్బులు) చెల్లించనవసరం లేదన్నారు. ఈ ఉత్సవాలనుపురస్కరించుకుని మండపాలు ఏర్పాటు చేసుకునే వారు ముందుగా పోలీస్, గ్రామరెవెన్యూశాఖ, విద్యుత్శాఖవారి అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాలలో రాత్రి సమయంలో దేవుని వద్ద నిర్వహించే కార్యక్రమాలలో శబ్ద కాలుష్యం అనగా (డీజే సౌండ్ సిస్టమ్స్) లాంటి యంత్ర సామాగ్రిని ఉపయోగించకూడదన్నారు. ప్రజల రాక పోకులకు ఎలాంటి అంతరాయం కలగకుండా రోడ్డు నిబంధనలు పాటిస్తూ మండపాలును ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ నిమజ్జనం రోజున ఎవ్వరు మద్యపానాలు సేవించకుండా, పాటకచేరీలు, ప్రజలకు అశాంతినికలిగించ ేనినాదాలుచేయకుండా శాంతియుతంగా, క్రమశిక్షణతోవినాయక నిమజ్జనం సకాలంలోసమయపాలన పాటించి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఎస్సై బ్రహ్మనాయుడు తెలిపారు.

# క్విస్ విద్యార్థుల రక్తదానం రిమ్స్, బ్రహ్మ కుమారీస్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### రక్తదానం చేసిన 110 మంది విద్యార్థులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రిమ్స్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్, ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, క్విస్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. దాదాపు 110 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి అభినందించారు. రక్తదానం ప్రాణదానంతో సమానం అని, ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. దాది ప్రకాశమణీ 18వ వర్ధంతి సందర్భంగా భారతదేశం, నేపాల్ రెండు దేశాల్లో కలిపి బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో 100 గంటలలో అనగా 2లక్ష యూనిట్లు సేకరిస్తున్నట్లు బ్రహ్మకుమారీస్ తెలియజేశారు. దాంట్లో భాగంగా క్విస్ ఇంజనీరింగ్ కళాశాల వారి సహకారంతో ఇక్కడ కూడా శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సృష్టించే దిశగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా క్విస్ కళాశాల యాజమాన్యానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థుల్లో సేవాభావం నింపే ఇలాంటి కార్యక్రమాలు చేయడం అద్భుతం అని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని కల్చరల్స్, ఎన్ ఎస్ ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో రిమ్స్ కి చెందిన డాక్టర్ వినీల, రేవతి, మాధవి, బ్రహ్మకుమారీస్, తదితరులు పాల్గొన్నారు.






# ఎరువులు, పురుగు మందులు జిల్లాలో సమృద్ధిగా ఉన్నాయి

## కలెక్టర్ జె వెంకట మురళి






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 22)
ఎరువులు, పురుగు మందులు బాపట్ల జిల్లాలో సమృద్ధిగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎరువులు, పురుగు మందుల విక్రయాలపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, ఏపీ చీఫ్ సెక్రటరీ విజయానంద్ కలిసి అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. కృత్రిమ కొరత లేకుండా చూడాలని, అక్రమ నిల్వలు, అక్రమ విక్రయాలు అరికట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. జిల్లా నుంచి కలెక్టర్ వెంకట మురళి హాజరయ్యారు. తదుపరి జిల్లాలోని అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. రుతుపవనాలు ముందుగా రావడం, విస్తారంగా వర్షాలు కురిసి కృష్ణా నది వరద ప్రభావంతో పంటల సాగు విస్తీర్ణం పెరిగిందని మంత్రి, సిఎస్ లకు కలెక్టర్ వెంకట మురళి వివరించారు. జిల్లాలో 76 వేల హెక్టార్లలో పంటల సాగు ప్రారంభమైందన్నారు. ప్రతి ఏటా ఆగస్టులో చేపట్టే పంటల సాగు కంటే అదనంగా 22 వేల 898 హెక్టార్లలో పంటలు వేశారని తెలిపారు. మెట్ట ప్రాంతాల్లో సైతం పంటల సాగు మొదలయ్యిందని వివరించారు. 577 మెట్రిక్ టన్నుల ఎరువులు, పురుగు మందులు ఉన్నాయని ఆర్ఎస్కే లలో ఉంచామన్నారు. ఐ ఎఫ్ ఎం ఎస్ లో నమోదు చేయకపోయినప్పటికీ రైతుల అవసరార్థం ముందుగానే విత్తనాలు, ఎరువులను రైతులకు పంపిణీ చేశామన్నారు. క్షేత్ర స్థాయిలోనూ పరిశీలన చేశామన్నారు. ప్రైవేట్ దుకాణాలలోనూ సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. రైతులకు యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. కృత్రిమ కొరత సృష్టించడానికి వ్యాపారుల ప్రయత్నిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు అవసరమైనన్ని ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అన్ని గ్రామాలలో సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. తాసిల్దార్, మండల వ్యవసాయ శాఖ అధికారి, సబ్ ఇన్స్పెక్టర్ లను కమిటీగా నియమిస్తున్నట్లు చెప్పారు. ఈ కమిటీ గ్రామాలలో పర్యటిస్తుందన్నారు. అక్రమ నిల్వలు, అక్రమ వ్యాపారాలపై పరిశీలన చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్‌గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర కేసరిలో 'వృక్షో రక్షతి రక్షితః' కు అధిక ప్రాధాన్యత

## మొక్కలు నాటిన వి సి, ప్రిన్సిపాల్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)
ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు " స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో భాగంగా వృక్షో రక్షతి రక్షితః విధానం ద్వారా మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యతను కల్పించి యూనివర్సిటీ పరిసరాలను అత్యంత పచ్చదనంగా తీర్చి దిద్దుతామని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. శుక్రవారం ఉదయం ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణంలో ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి,ఫైనాన్స్ అధికారి కృష్ణారావు తదితరులు మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి మాట్లాడుతూ మొక్కలను అధికంగా పెంచడం వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ అందిస్తాయని అంతేగాక యూనివర్సిటీ పరిసరాలు పచ్చదనంతో, పరిశుభ్రంగా, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తాయని అన్నారు.నగరాలు,పట్టణాలు, గ్రామాలు అనే తారతమ్యం లేకుండా,వయస్సుతో సంబంధం లేకుండా అన్ని ప్రాంతాలలో ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం ద్వారా హరిత వనాలను విరివిగా అభివృద్ధి చేయవచ్చునని, ఇందులో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ విద్యార్థులు తప్పకుండా భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. మొక్కలు నాటిన అనంతరం పలువురు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లకు వి.సి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్, ఆక్వా కల్చర్ విభాగం సహాయక ఆచార్యుడు డాక్టర్ బి. సురేష్, డాక్టర్ అశ్వర్థ నారాయణ, గార్డెనర్ రమేష్ తోబాటు బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్. ఎస్.ఎస్.వాలంటీర్లు, ఏ.కే.యూ కళాశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## కలెక్టర్‌కి వినతి పత్రం అందించిన గోగిన అదిశేషు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 22)
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకట మురళికి భావపురి దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు, జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు వినతి పత్రం అందించారు. బాపట్ల జిల్లా పరిధిలోనే పెన్షన్లు తీసుకుంటున్న దివ్యాంగులకు గత కొన్ని రోజుల నుంచి దివ్యాంగుల సర్టిఫికెట్ రియల్ చేస్తూ ఉన్నారు ఈ ఒక్క రిఫికేషన్ లో బాపట్ల జిల్లా పరిధిలోనే మూడు వేలుకు పైచిలుకున దివ్యాంగుల పెన్షన్ లో తొలగించారని జిల్లాలో ఉన్న దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారు అర్హులైన మూగ,చెముడు, కుంటి, గుడ్డి ,మెంటల్ హ్యాండీక్యాప్డ్ వీరందరికీ గతంలో 2010 నుంచి 2019 వరకు ఇచ్చిన సర్టిఫికెట్ లో 100 .90 .80% దివ్యాంగుల వైకల్యం ఉన్నవారికి వీరందరికీ జిల్లాలోని రియల్ ఫికేషన్ చేసిన డాక్టర్స్ దివ్యాంగుల వైకల్యం తగ్గించి సర్టిఫికెట్ ఇచ్చారు. దివ్యాంగుడైన వారికి 2010లో ఆ ఒక దివ్యంగుడు వయసు 15 .20.25 .35 ఆ వయసులో దివ్యాంగుల వైకల్యం 100. 90. 80 ఉన్న దివ్యంగుల వైకల్యాన్ని 2025లో దివ్యాంగుల సర్వే దివ్యాంగులు వయసు 35 45 40 50 60 వయసు ఉన్న దివ్యాంగుడికి దివ్యాంగుల వైకల్య శాతం తగ్గుతుందా పెరుగుతుందా ఈ ఒక రియల్ పేషన్లో 100 ఉన్నవాడికి 80 90 ఉన్న వారికి 70 80 ఉన్నవారికి 50 ఈ విధంగా దివ్యాంగుల సర్టిఫికెట్లలో ఇప్పుడు వెరిఫికేషన్ చేసిన డాక్టర్స్ చేసిన తప్పిదం వల్ల దివ్యాంగులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోతారని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళికి తెలిపారు. కలెక్టర్ వెంటనే స్పందించి అర్హులైన దివ్యాంగులకు న్యాయం చేస్తామన్నారు. భావపురి దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు, జనసేన పార్టీ దివ్యాంగులు, జనసైనికుడు గోగన ఆదిశేషం, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ల శ్రీనివాసరెడ్డి, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి ముట్టి కిరణ్, కంది వెంకటరెడ్డి, మౌలాలి, జానీ భాష, రామరెడ్డి, జోసెఫ్, రవి, శ్రీనివాసరావు, గురవయ్య, ఎంఆర్పిఎస్ నాయకులు, దివ్యాంగుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పొదిలిలో ఘనంగా మానవతా శాంతి ర్యాలీ









(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 22)
మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మానవత సేవా సంస్థ పొదిలి శాఖ ఆధ్వర్యంలో శివాలయం నుండి పెద్ద బస్టాండ్ ట్రాఫిక్ ఐలాండ్ వరకు దాదాపు 250 మంది విద్యార్థిని, విద్యార్థులతో మానవత కమిటీ, సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. శాంతి ర్యాలీ ప్రజలలో మానవత సంస్థ ఔన్నత్యాన్ని, శాంతి సమాజం కోసం చేయాల్సిన ప్రయత్నాలను స్లొగన్స్ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెలిశెట్టి వెంకటేశ్వర్లు (శ్రావణి), చైర్మెన్ కాటూరి వెంకట నారాయణబాబు, డైరెక్టర్ సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు కాకునూరి యల్లమందారెడ్డి, జిల్లా కార్యదర్శి కపురం శ్రీనివాసరెడ్డి, సోమిశెట్టి చిరంజీవి, అప్పల సత్యం, దాతలు పేర్ల వెంకట శ్రీనివాసరావు, యక్కలి శేషగిరి, జి శ్రీనివాసులు, మహిళా సభ్యురాళ్లు కిరణ్మయి, వరికూటి శిరీషా, సామి పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ధృవీకరణ పత్రాల పరిశీలన






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)
కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నియామక ప్రక్రియలో భాగంగా అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు మరియు డీపీఓ సిబ్బంది నిర్వహించారు. ఈ పరిశీలనకు మొత్తం 349 మంది అభ్యర్థులకు గాను 327 మంది హాజరయ్యారు. (సివిల్ - 144/153, ఏపీఎస్పీ-183, 196) అభ్యర్థుల విద్యార్హత, కుల ధ్రువీకరణ పత్రం, స్థానికత సర్టిఫికేట్, స్పెషల్ కేటగిరి సర్టిఫికేట్, ఇతర అవసరమైన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, అభ్యర్థుల వద్ద నుండి మూడు సెట్ల అటెస్టేషన్ పత్రాలను తీసుకున్నారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి అభ్యర్థి సమర్పించిన పత్రాలను కుణ్ణంగా పరిశీలించటం జరిగిందని, సరైన ధ్రువీకరణ పత్రాలు ఉన్న అభ్యర్థులకే ఉద్యోగం వస్తుందని, ఎవరైనా తప్పుడు పత్రాలు ఉన్నట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పత్రాల పరిశీలన అనంతరం, అర్హత ఉన్న అభ్యర్థులను తదుపరి నియామక దశకు ఎంపిక చేయడం జరుగుతుంది. అభ్యర్థులు తమ పత్రాలను సమర్పించడానికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించామని, ఏవైనా సందేహాలు ఉంటే అక్కడికక్కడే నివృత్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఏవో పీఈ విజయ కుమార్, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, డీపీఓ సూపరింటెండెంట్‌లు ఎస్కే సంధాని బాషా, డి శైలజ, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# సునీల్ కుమార్ గుప్తాకు సత్కారం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 22)
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సునీల్ కుమార్ గుప్తాను శుక్రవారం ఏపిజిబి బ్యాంకు కార్యాలయంలో పొదిలి హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మొగల్ కరిముల్లా బేగ్ ఘనంగా సన్మానించారు. మూడున్నర ఏళ్ల పాటు పొదిలి ఏపీజీబీ బ్యాంకులో మేనేజర్‌గా సేవలందిస్తూ బదిలీ పై విజయవాడ వెళుతున్న సునీల్ కుమార్ గుప్తాను హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కరిముల్లా బేగ్ కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు. సునీల్ కుమార్ గుప్తా దంపతులను దుశ్శాలువా, పూలమాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, హబీబుల్లా సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నాయుడుపాలెంలో బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ కార్యక్రమం

## మా ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఆగస్టు 22)

వైసీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం పుల్లలచెరువు మండలం నాయుడుపాలెం గ్రామంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైయస్ఆర్‌సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు దోమకాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాయుడుపాలెం గ్రామంలో ఇంటింటా పర్యటించి చంద్రబాబు మోసాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా నాయకులు క్యూ ఆర్ కోడ్ ను ఆవిష్కరించి స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు అనేక హామీలు ఇచ్చి..తీరా అధికారంలోకి వచ్చాక మోసం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతూ వైయస్ఆర్‌సీపీ నాయకులపై దాడులు, అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపుతున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కూటమి నాయకులు చేస్తున్న అరాచకాలు, దాడులపై పార్టీ అనుబంధ విభాగాల నాయకులు ఎప్పటికప్పుడు స్పందిచలన్నారు. కేసులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్ని విషయాలలో మనకు ముందుంటారని తెలిపారు. కూటమి అరాచకాలను, దాడులను ఎప్పటికప్పుడు సోషల్‌మీడియా ద్వారా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రకాశం జిల్లా పంచాయతీరాజ్ వింగ్ సెక్రెటరీ భూమిరెడ్డి సుబ్బారెడ్డి, ప్రకాశం జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జానకి రఘు, యువ నాయకుడు సర్పంచ్ సత్తి రెడ్డి, నాయుడుపాలెం సర్పంచ్ కోటిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఖాసీం వలి , పుల్లలచెరువు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు కంచర్ల ఏడుకొండలు, టౌన్ యూత్ అధ్యక్షుడు కంచర్ల దినేష్ ఆయా విభాగాల అధ్యక్షులు,గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.






# బాల్య వివాహాలు నిషేదిద్దాం బాలల హక్కులను కాపాడదాం

### ఆర్‌డిఓ కేశవర్ధన్‌రెడ్డి




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 22)

బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కనిగిరి డివిజన్ అధికారి కార్యాలయంలో బంగారు బాల్యం కనిగిరి డివిజన్ కమిటి, ఐసిడిసి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహల నిరోధక చట్టం 2006 పై అవగాహన గోడ పత్రికను ఆర్‌డిఓ కేశవర్ధన్‌రెడ్డి, కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ చేతుల మీదగా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రుల్లో అవగాహన లేక పోవడం వల్లనే చిన్నతనంలోనే పిల్లలకు పెళ్లిళ్లు చేస్తున్నారని ఆర్‌డిఓ అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్టు తెలిస్తే డయల్ 100, ఐసీడీఎస్ సీడీపీవో, చైల్డ్‌లైన్ 1098, తహసీల్దార్, సీడీపీవో, గ్రామస్థాయిలో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శులకు సమాచారం అందించవచ్చునని తెలిపారు. ఈ చట్టం ప్రకారం అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తరువాతే వివాహం చేయాల్సి ఉంటుంది. అలా కాదని పెళ్లి చేస్తే పెళ్లి కుమారుడికి, అతని తల్లిదండ్రులకు, పెళ్లికి హాజరైన వారికి, వివాహం చేసిన పురోహితులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం వుందని అన్నారు. మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మైనర్ బాలికను వివాహం చేసుకుని జీవనం సాగిస్తే వరుడు, అతని తల్లిదండ్రులు, బాలిక తల్లిదండ్రులు, బంధువులకు పోక్సో చట్టం ప్రకారం 10 నుంచి 20 ఏళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా విధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుమతి, బంగారు బాల్యం కమిటి సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, ఏరువారిపల్లి సర్పంచ్ దమ్ము వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి లక్ష్యాలు, సాధించిన పురోగతి పై కేపిఐసిలో నిక్షిప్తం చేయాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 22)

అభివృద్ధి లక్ష్యాలు, సాధించిన పురోగతిపై ఎప్పటికప్పుడు కేపిఐసిలో నిక్షిప్తం చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సంబంధిత



శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం సూచించిన అంశాలలో అభివృద్ధి సాధనకు అధికారులు కృషి చేయాలన్నారు. మండలాల వారీగా సంబంధిత శాఖల అధికారులు సమీక్షలు నిర్వహించాలని సూచించారు. విపత్తుల నిర్వహణ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు వైద్య ఆరోగ్య శాఖల వివరాలు సంబంధిత వెబ్ సైట్‌లో నిక్షిప్తం కాకపోవడంపై ఆరా తీశారు. సాంకేతిక సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా కలెక్టరేట్ ఆవరణమంతా ఒక వెయ్యి మొక్కలు నాటాలని కలెక్టర్ తెలిపారు. అటవీ శాఖ అధికారులు, డ్వామా అధికారులు సమన్వయంతో మొక్కలు నాటాలని సూచించారు. ప్రధానంగా మామిడి, సపోటా, నేరేడు, పనస, సీమచింతకాయలు, చింతకాయ, జామ, సీతాఫలం, కొబ్బరి, ఉసిరి, తాటి, ఈత మొక్కలు నాటాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ షాలేమ్ రాజు, డిపిఓ ప్రభాకర్ రావు, డ్వామా పిడి జయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలకు తరలిరండి




(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఆగస్టు 22)

100 సంవత్సరాల చరిత్ర గల పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ అని సీపీఐ మండల కార్యదర్శి జి వి గురునాధం అన్నారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంగోలు నగరంలో జరుగు సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి ప్రతి కుటుంబం నుండి అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భవించిన అప్పటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలలో పాల్గొనడం జరిగిందన్నారు. తెలంగాణా సాయుధ పోరాటంలో అనేకమంది కమ్యూనిస్టులు ప్రాణాలు వదిలారన్నారు. అనేకమంది పేద ప్రజలకు భూములు పంపిణీ చేయడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకం అన్నారు. దున్నేవాడిదే భూమి అనే నినాదంతో పేదలకు భూమి హక్కు కల్పించేలా ఉద్యమించిన పార్టీ కమ్యూనిస్ట్ పార్టీ అన్నారు. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధనలో సీపీఐ పార్టీ ఎనలేని కృషి చేసిందన్నారు. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధనకు పాదయాత్రలు, పోస్ట్ కార్డు ఉద్యమాలు, సంతకాల సేకరణ వంటి ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. కార్మికుల పక్షాన అనేక ఉద్యమాలు చేయడం జరిగిందనారు. సీపీఐ 28 వ రాష్ట్ర మహాసభలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభలకు సంబందించిన కార్యాచరణ, సమీకరణ ఇప్పటికే పూర్తి అయిందని వివరించారు. కేవలం యర్రగొండపాలెం నియోజకవర్గం నుండి సుమారు 1000 మందిని తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వరములివ్వు వరలక్ష్మి శ్రీగిరికి శ్రావణ శుక్రవార శోభ

### కుంకుమార్చనలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం శ్రావణ శుక్రవార శోభతో.. భక్తుల రద్దీతో కళకళలాడింది. సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ వేద పండితులు పొదిలి భానుప్రకాశ శర్మ, శనగవరపు రవితేజ భక్తులచే శాస్త్రోక్తంగా వరలక్ష్మీ పూజ, కుంకుమార్చన నిర్వహింప చేసారు. వరలక్ష్మీ వ్రతంతోపాటు వరలక్ష్మి పూజ చేయడం వల్ల సిద్ధించే విశేష పుణ్య ఫలం, సమకూరే సౌభాగ్య సంపదల గురించి వారు భక్తులకు సుబోధకంగా వివరించారు. కుంకుమార్చనకు అవసరమైన పూజా సామగ్రితోపాటు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి, మహాలక్ష్మి అమ్మవారి రూపులను ఆలయ నిర్వాహకులు భక్తులకు ఉచితంగా అంద చేసారు. ఆలయ అర్చకులు శ్రీవారికి శుక్రవార విశేష అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్యనిర్వహణ ధర్మకర్త సీ వీ రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.





# చెన్నారెడ్డి పల్లెలో పొలంబడి

### రైతులు పంటల సాగులో నైపుణ్యాన్ని సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### మండల వ్యవసాయ అధికారిణి పి జోష్నా దేవి




(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 22)

రైతులు పంటల సాగులో మంచి నైపుణ్యాన్ని సాధించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పొలంబడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని మండల వ్యవసాయ అధికారిణి పి జోష్నాదేవి పేర్కొన్నారు. మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో రైతులతో గ్రామసభ మండల వ్యవసాయ అధికారిణి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసుకునే సమయంలో ప్రతి ఒక్క రైతుమంచినైపుణ్యంసాధించి అభివృద్ధి చెందాలన్నారు. ఆరోగ్యవంతమైన పంటలను సాగు చేసుకోవాలన్నారు. మిత్ర పురుగులను, సంరక్షించుకోవడం, సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులను పాటించడం దీంతో అధిక దిగుబడులను సాధించడం పొలంబడి ముఖ్య ఉద్దేశం అన్నారు. రైతులు విత్తనాలు నాటిన నాటినుండి కోత కోసం తవరకు సుమారు 14 వారాలపాటు శిక్షణ కార్యక్రమాలు జరపడం జరుగుతుందన్నారు. అంతే కాక మట్టి నమూనాల సేకరణ, విత్తన శుద్ధి అనే అంశాల పై ప్రదర్శన చేసి చూపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దేవేంద్ర, విఏఏ అరవింద కుమార్, చెన్నారెడ్డిపల్లి, గ్రామ రైతు సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# 100 ఉపన్యాసాల కన్నా ఒక్క పాట శక్తివంతమైనది

ప్రజా కళాకారులు దేశంలోని రుగ్మతల పై, మతోన్మాదం పై సాంస్కృతికోద్యమం నిర్వహించాలి
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పిలుపు
ఉత్సాహవంతంగా ఏపీ ప్రజానాట్యమండలి ఒంగోలు కళా మహోత్సవాలు
ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ప్రజా వాగ్గేయకారులు గోరేటి వెంకన్న, ఏపూరి సోమన్న
ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సినీ హీరోలు
మాదాల రవి, సన్నీ అఖిల్, దర్శకుడు బాబ్జి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

100 ఉపన్యాసాల కన్నా ప్రజా కళాకారుని ఒక పాట ఎంతో శక్తివంతంగా ప్రజలను చైతన్య పరుస్తూ దూసుకుపోతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పేర్కొన్నారు. సిపిఐ వందేళ్ళ పండుగను పురస్కరించుకొని ఒంగోలులో ఈ నెల 23వ తేదీ నుండి నిర్వహిస్తున్న సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుండి స్థానిక సీవీఎన్ రీడింగ్ రూమ్ ఆవరణంలో ఒంగోలు కళా మహోత్సవం మూడవ రోజుకు చేరుకుంది. మూడో రోజు కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆర్ రామకృష్ణ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం నేడు క్లిష్ట పరిస్థితుల్లో ఉందన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా దేశంలో పలు మతాలు, కులాలు, భాషలు ఉన్నాయన్నారు. ఇన్ని రకాల ప్రజలను ఐక్యంగా ఉంచడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన లౌకిక రాజ్యాంగం గొప్ప స్ఫూర్తితో నిలిచింది అన్నారు. అయితే దేశంలో అధికారంలోకి వచ్చిన మనువాదులు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ దేశ సంపదను దోచుకుంటూ, ప్రజల మధ్య కులమతాల చిచ్చులు పెడుతూ పాలన సాగిస్తుందన్నారు. బిజెపిపై వామపక్ష పార్టీలు సాగిస్తున్న పోరాటంలో ప్రజా కళాకారులు కీలక పాత్ర పోషించాలని



పిలుపునిచ్చారు. ప్రజలను చైతన్యవంతం చేస్తూ పాలకుల అవినీతి భాగోతాలను ఎండ కట్టాలని కోరారు. సిపిఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా వెయ్యి మంది కళాకారులు వందలాది కళారూపాలతో పాల్గొనటం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథిగా సినీ హీరో మాదాల రవి మాట్లాడుతూ దేశంలో జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు అనేకం ఉన్నప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీలు, అభ్యుదయవాదులు ఐక్యంగా నిలిచి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఆయుధాలు కన్నా గొప్ప శక్తివంతమైనది ప్రజా కళ అన్నారు. ప్రపంచానికి నిజమైన హీరోలు భగత్ సింగ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చేగువేరా వంటి వారిని పేర్కొన్నారు. ఏపీ ప్రజానాట్యమండలి కళాకారులు, అన్న నల్లూరి వెంకటేశ్వర్లు శిష్యులు మాదాల రంగారావు, టి కృష్ణ, వందేమాతరం శ్రీనివాస్, దర్శకులు బాబ్జి వంటి వారు సినీ రంగాన్ని ఆకాశం నుండి నేలకు దించిన వారే అని గుర్తు చేశారు. దేశంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా నిలవాలని కోరారు. సినీ దర్శకులు బాబ్జి మాట్లాడుతూ తాము ఇంత గొప్ప స్థాయిలో ఉన్నామంటే దానికి కారణం ఏపీ ప్రజానాట్యమండలి అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారులు గోరేటి వెంకన్న, ఏపూరి సోమన్న ఆట, పాట, మాట ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్య, నాగరాజు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న కళారూపాలు**

ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన కళా ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పేదలదే ఎర్రజెండా రా... సిపిఐ ఎర్రజెండారా, నిండు అమాస నాడు ఓ లచ్చ గుమ్మడి, కమ్యూనిజం పిలుస్తుంది కదలిరా సోదరా, ఎర్రని జండ మ్మ మా ఎర్రని జెండా అమ్మ, ఏం ప్రజా కళాకారులం ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి మేమందరం, ఓ వందేళ్ళ చరిత్ర ఎర్ర జెండా మనదేరా, గగన కాంతిలో ఎర్రగా వంటి పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. అలాగే తిరుపతి కళాకారుల పల్లె పల్లె ఎగరవే ఎర్రజెండా, యువతరం శివమెత్తితే, కర్నూలు జిల్లా కళాకారుల చెట్టు పేరు చెప్పి, పాడవోయి భారతీయుడా, అజేయం ఈ కమ్యూనిజం వంటి పాటలకు నృత్యాలు ప్రేక్షకుల చేత ఈలలు వేయించాయి. అలాగే సుబ్బన్న ఫ్లూటు వాయిద్యంపై పాడిన ఎర్రజెండా గుండెల్లోన ఒదిగిన వాళ్ళు రా పాట ప్రత్యేక ఆకర్షణగా నిలబడింది. అలాగే ప్రజా వాగ్గేయకారులు గోరేటి వెంకన్న, సోమన్నల పాటలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.

---




# వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా, నియమ నిబంధనలకు లోబడి

### ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి - ఎస్ఐ సుధాకర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభమయ్యే వినాయక చవితి వేడుకల నేపథ్యంలో, భక్తులు పాటించాల్సిన నియమ నిబంధనలు మరియు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్ సూచనలు తెలిపారు. వినాయక చవితి వేడుకలలో భాగంగా పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేయాలనుకునే వారు తప్పనిసరిగా పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మంటపం ఏర్పాటు చేయు ప్రజల కోసం పోలీస్ శాఖ ప్రత్యేకంగా సింగిల్ విండో సిస్టం ద్వారా గణేష్ ఉత్సవాలకు అనుమతులను పొందే విధానం వెబ్సైట్ నందు గణేష్ మండపం ఏర్పాటు చేయదలచిన కమిటి సభ్యుల వివరాలు, మంటపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీసు స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, మంటపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ఠ ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయంలో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలి. ఈ అనుమతులు పొందడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. ఆన్ లైన్ లో దరఖాస్తు సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి సమర్పించబడుతుందన్నారు. ఎస్‌హెచ్‌వో తనిఖీ చేసి ఏర్పాటు సురక్షితంగా మరియు నిబంధనలకు అనుగుణంగా ఉన్నట్లుగా తేలితే, క్యూఆర్ కోడ్ కలిగిన నిరభ్యంతర పత్రాన్ని జారీ (ఎన్‌వోసీ) చేస్తారు. ఈ పత్రాన్ని ప్రింట్ చేసి గణేష్ మంటపంలో ఉంచాలి. గణేష్ ఉత్సవాలు నిర్వహించే కమిటీ నిర్వాహకులు వెబ్‌సైట్ సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. వినాయక చవితి వేడుకల సందర్భంగా పాటించాల్సిన నియమ నిబంధనలు, తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు తెలియజేశారు. వినాయక చవితి ఉత్సవాల సమయంలో బాణసంచా వాడకూడదు. పందిళ్ల వద్ద, ఊరేగింపు సమయంలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నృత్యాలు జరగకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి మరియు బాధ్యత వహించాలి. ఊరేగింపు సమయంలో పోలీసుల అనుమతి లేకుండా వేషధారణలు, ఎక్కువ శబ్దము వచ్చే వాయిద్యాలు అనగా డిజే, తదితరాలకు అనుమతి ఉండదు. నిమజ్జన ఊరేగింపుకు అనుమతించిన సమయం, నిమజ్జనకు కేటాయించిన ప్రదేశం, అలాగే ఊరేగింపుకు కేటాయించిన మార్గాలలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా, రద్దీ తగ్గించేందుకు, భద్రత కోసం తగినంత మంది కమిటీ సభ్యులు, ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

---

# విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

విద్యార్థులకు బోధనతో పాటు పాఠశాలల్లో వారి భద్రతకు కూడా అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. శుక్రవారం విద్యాశాఖ ఉన్నతాధికారులతో తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఎంతమంది విద్యార్థులకు బర్త్ సర్టిఫికెట్లు లేవో గుర్తించాలని డీఈఓ కిరణ్ కుమార్ కు చెప్పారు. మండల స్థాయిలో తాసిల్దార్లు, ఎంఈఓ లు సమన్వయంతో ఈ సమస్యను పరిష్కరించేలా చూడాలన్నారు. తరగతి గదులలో పైనుంచి పెచ్చులు ఊడి పడటం, శిథిలావస్థకు చేరటం లాంటి పరిస్థితి ఎక్కడ ఉందో గుర్తించి వాటిని బాగు చేసేందుకు అవసరమైన నిధుల అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. ‘ మనబడి – మన భవిష్యత్తు ‘ పథకంలో భాగంగా అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. తల్లికి వందనం పథకంలో భాగంగా లబ్ధిదారుల ఈ– కేవైసీ, టీచర్ల బయోమెట్రిక్ హాజరు, మన జిల్లా నుంచి మైగ్రేట్ అవుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులపై చేపట్టిన వివిధ క్రమశిక్షణ చర్యల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను లైంగిక వేధింపులకు గురి చేసే ఉపాధ్యాయులపై క్రమశిక్షణ, క్రిమినల్ చర్యలు తీసుకోవడంలో వెనకాడ వద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల భద్రతలో రాజీలేదని తేల్చి చెప్పారు. ఇంటర్మీడియట్లో నమోదైన విద్యార్థులు, వారి పురగతి పైనా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సమావేశంలో ఆర్ఐఓ ఆంజనేయులు, జిల్లా డిప్యూటీ విద్యాధికారులు ఎం.శ్రీనివాసులు, చంద్రమౌళీశ్వరరావు, సమగ్ర శిక్ష అధికారులు పాల్గొన్నారు.



---

# బదిలీ అయిన సిబ్బందిని ఘనంగా సత్కరించిన తాలూకా సిఐ విజయకృష్ణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ నుంచి వివిధ పోలీస్ స్టేషన్ లకు బదిలీ అయిన ఏఎస్ఐ కృష్ణమూర్తి, హెడ్ కానిస్టేబుళ్లు మల్లు నాయక్, శ్రీనివాసరావు, కానిస్టేబుళ్లు శేషిరెడ్డి, రమేష్ నాయక్, నాసరయ్య లను ఒంగోలు తాలూకా సిఐ విజయకృష్ణ, ఎస్ఐలు ఫణి భూషణ్, సందీప్, సిబ్బంది ఘనంగా సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. ఇక్కడ చేసిన విధంగానే వారు వెళ్ళబోయే కొత్త పోలీస్ స్టేషన్లో కూడా మంచిగా విధులు నిర్వహించి పోలీస్ డిపార్ట్మెంట్‌కి మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు.

# యువత, విద్యార్థులు డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### వెలిశెట్టి వెంకటేశ్వర్లు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 22)

పాఠశాల కళాశాలలో విద్యార్థులు యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్థానిక నాయకులు వెలిశెట్టి వెంకటేశ్వర్లు (శ్రావణి) అన్నారు. శుక్రవారం పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏపీ సాక్స్, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆద్వర్యంలో లైబ్రేరియన్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు సహకారంతో విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధులు, డ్రగ్ డి–ఆడిక్షన్లపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన శ్రావణి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అలాగే హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ ఉన్న వారిపట్ల చిన్నచూపు చూడకూడదని అలా చూసిన వారిపట్ల చట్టరీత్యా ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకునే విధంగా చట్టాలు ఉన్నాయనన్నారు. చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం, ప్రకాశం జిల్లా రిసోర్స్ పర్సన్ గాలి స్వరూప్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి పట్ల ఎటువంటి సందేహాలు, అనుమానాలు ఉన్నా జాతీయ హెల్ప్ లైన్ 1097కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలియచేసారు. కండోమ్ బాక్సు ఇబ్బందులు గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రకాశం జిల్లాలోని అన్ని గ్రామాల్లో అవగహన సదస్సులు, సేవలు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా యువత, మహిళలు, పొదుపు సంఘాలు, కార్మికులు, గ్రామ ప్రజలను భాగస్వాములు చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబి కౌన్సిలర్ నాగరాజ కుమారి, జోనల్ సూపర్వైజర్ భాస్కర్, కళాశాల లెక్చరర్స్ పద్మారావు, రమణారెడ్డి, నరసారెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు, స్థానిక లింక్ వర్కర్ నీలిశెట్టి సురేష్ బాబు పాల్గొన్నారు. అనంతరం మాదిరెడ్డిపాలెం గ్రామంలో డోర్ టూ డోర్ విజిట్ చేసి గ్రామస్తులకు కూడా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.

# పంచాయతీ పురోగతుల పై శిక్షణ ఇంచార్జి ఎంపీడీవో





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 22)

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక పై శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇంచార్జి ఎంపీడీవో కాసిం పేరా అధ్యక్షుని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీలు అభివృద్ధి ప్రణాళికలను రూపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా పంచాయతీ సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంఈఓ, హౌసింగ్ ఏఈ, ఏపీఓఎన్ఆర్జిఎస్, పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్యమే లక్ష్యం పోలీసు వారి హెచ్చరిక

## సినీమా దర్శకుడు బాబ్జి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

సమాజాన్ని సజీవంగా ఉంచేది, ప్రజల్లో నిత్య చైతన్యాన్ని రగిలించేది కళలే అని సినీ దర్శకుడు బాబ్జి చెప్పారు. సిపిఐ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న కళా ఉత్సవాలలో పాల్గొనేందుకు ఒంగోలుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దేశం సంక్షోభంలో కూరుకొని పోయిందన్నారు. దేశ ప్రజల సంపదపై కార్పొరేట్ శక్తులు పెత్తనం కొనసాగిస్తున్నారన్నారు. ప్రజలు నమ్మకమైన ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఇలాంటి సంక్షోభ సమయంలో కవులు, కళా కారుల బాధ్యత పెరిగిందని చెప్పారు. సామాన్య ప్రజలను మాట్లాడే పరిస్థితులు లేకుండా పోయాయాని, కవులు, కళా కారులే ప్రజల గొంతులను వినిపిస్తున్నారని చెప్పారు. ప్రజల్ని చైతన్య వంతులను చేస్తున్నారు కనుకనే గౌరీ లంకేష్, ధబోల్కర్ లను తిరోగమనశక్తులు హతమార్చారని ఆరోపించారు. ప్రజలలో ఆలోచనలను రికెత్తిస్తున్నందుకే గద్దర్ గుండెల్లో తూటాలు దించారని విమర్శించారు. అయినప్పటికీ అనేకమంది కవులు, ప్రజా కళా కారులు గళం విప్పి మాట్లాడుతూనే వున్నారని చెప్పారు. ఈ క్రమంలోనే ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు పాలకులు సినిమా మాధ్యమాన్ని ఎంచుకున్నారని, చరిత్రపేరుతో అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని చెప్పారు. కార్పొరేట్ శక్తులు సినిమా రంగాన్ని శాసిస్తున్నారని, ప్రజల గొంతు వినిపించకుండా కుయుక్తులకు పాల్పడుతున్నారన్నారు. అధికార రాజకీయాలు చేయకుండా కమ్యూనిస్టు పార్టీలు ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్నాయని చెప్పారు. చట్ట సభలలో కమ్యూనిస్టులు లేకపోవడం వలన ఆయా పార్టీలకు కలిగే నష్టం ఏమి లేదని, ప్రజలకు, దేశానికే నష్టమని స్పష్టం చేశారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రజల్ని చైతన్యవంతం చేస్తామని తెలిపారు.

# 8వ రోజు పుస్తక మహోత్సవం

# సాహిత్యంతో పాటు దేశభక్తి, విజ్ఞాన ప్రదర్శనలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

ఒంగోలులో జరుగుతున్న మూడవ పుస్తక మహోత్సవం ఎనిమిదవ రోజు శుక్రవారం విద్యార్థులు, తల్లిదండ్రులు, రచయితల సందడితో కొనసాగింది. పాఠకుల స్పందనతో పుస్తక స్టాల్స్ వద్ద రద్దీ నెలకొంది. కథల పుస్తకాలు, రంగుల పుస్తకాలు, యాక్టివిటీ పుస్తకాలు, నవలల కోసం ప్రజలు ఉత్సాహంగా పుస్తకాలను కొనుగోలు చేశారు.

### దేశభక్తి గీతాలు, విజ్ఞాన ప్రదర్శన

మధ్యాహ్నం 3 గంటలకు సుమారు 80 మంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్న దేశభక్తి గీతాల పోటీ ఉత్సాహంగా సాగింది. సాయంత్రం 5 గంటలకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం పలు సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శన పిల్లలను ఎంతగానో ఆకట్టుకుంది.

### విశాలాంధ్ర ప్రచురణల పుస్తకావిష్కరణ

సాయంత్రం 6 గంటలకు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారి రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. వివిన మూర్తి "వాడూ... నేనూ" డాక్టర్ దేవరాజు మహారాజు రచించిన "హిందుత్వ సింహాసనంపై అబద్ధాల చక్రవర్తి" పుస్తకాలు విడుదలయ్యాయి. ఈ కార్యక్రమానికి విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ సంపాదకులు గడ్డం కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవివి సత్యనారాయణ మూర్తి, విబిఎఫ్ఎస్ అధ్యక్షులు లక్ష్మయ్య, విబిఎఫ్ఎస్ కార్యదర్శి మనోహర్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెవివి సత్యనారాయణ మాట్లాడుతూ వివిన మూర్తి రచన "వాడూ... నేనూ" దళిత సమాజం ఎదుర్కొంటున్న





సమస్యలను నవల రూపంలో తెలియజేస్తుందని, ఈ నవలలో వామపక్షాల చరిత్ర కూడా రచయిత చేర్చారని అన్నారు. డాక్టర్ దేవరాజు మహారాజు పుస్తకం "హిందుత్వ సింహాసనంపై అబద్ధాల చక్రవర్తి" గురించి వక్తలు మాట్లాడుతూ ఈ పుస్తకం ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరిస్తూ, మోడీ ప్రభుత్వంపై, న్యాయవ్యవస్థపై విమర్శనాత్మకంగా రాసిందని అన్నారు. ఇదే



ప్రాంగణంలోని మాదాల రంగారావు సాహిత్య వేదికపై మరో పుస్తకం కూడా ఆవిష్కరించబడింది.

### శనివారం కార్యక్రమాలు

పుస్తక మహోత్సవంలో రేపు (శనివారం) కూడా పలు ఆసక్తికరమైన కార్యక్రమాలు జరగనున్నాయి. మధ్యాహ్నం 3 గంటలకు పాఠశాల విద్యార్థుల కోసం మైమ్ మరియు మోనో యాక్షన్ పోటీలు ఉంటాయి. సాయంత్రం 6 గంటలకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారి మరో రెండు పుస్తకాలు ఆవిష్కరించబడతాయి. ఆ తర్వాత, సాయంత్రం 7 గంటలకు "ప్రకాశం జిల్లా సంస్కృతి, సాహిత్యం మరియు కళారూపాలు" అనే అంశంపై ఒక చర్చా కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమానికి శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) అధ్యక్షత వహిస్తారు. మాదాల రవి, మద్దినిని రమేష్, చంద్ర సిద్ధార్థ వంటి ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు సినిమా ప్రముఖులు ఈ చర్చలో పాల్గొంటారు.

# 100 బంగారు కుటుంబాల్ని దత్తత తీసుకున్న చీఫ్ విప్ జీవీ దంపతులు

## నూజెండ్ల మండలం కమ్మవారిపాలెంలో లబ్దిదారులతో సమావేశం







(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, ఆగస్టు 22)

పేదరికం నిర్మూలనలో భాగంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4లో భాగంగా 100 బంగారుకుటుంబాలను దత్తత తీసుకున్నారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు దంపతులు. అందులో భాగంగా నూజెండ్ల మండలం కమ్మవారిపాలెం గ్రామంలో ఎంపిక చేసిన 60 కుటుంబాల లబ్దిదారులతోనూ శుక్రవారం వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్ ఓకే అన్న విప్ జీవీ సెంటు పొలం గానీ, గజం జాగా గానీ ఏమీ లేని నిరుపేద ఎస్టీ కుటుంబాల్లో వెలుగు కోసం ఈ చొరవ తీసుకున్నామన్నారు. పిల్లల ను చదివించుకోవడం, చివరకు వారికి బట్టలు కొనేందుకు కూడా స్థోమత లేని వారిని శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఆదుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కమ్మరిపాలెంలో 60 కుటుంబాలు, మిగిలిన వారిని వినుకొండ పట్టణంలో చెంచులు, యానాదులు, ఇతర వర్గాల నిరుపేదల నుంచి ఎంపిక చేస్తామని తెలిపారు. పేదరికంలో ఉన్న కుటుంబాలకు ఒక చేయి అందించి పైకి తీసుకుని వచ్చే ఈ ప్రయత్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబే తనకు ఆదర్శమన్నారు. కుటుంబాలకు చేయూత, పిల్లలకు చదువులు, ఇళ్లు లేని వారికి ప్రభుత్వ సహకారంలో ఇంటి నిర్మాణం అన్నీ చేపడతామ న్నారు. ముఖ్యమంత్రిచంద్రబాబు పేరుతో కమ్మరివారిపాలెంలో కాలనీ నిర్మించి ఇస్తామన్నారు. పిల్లల్ని సకాలంలో స్కూల్‌కు తీసుకుని వెళ్లేందుకు శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఒక ఆటో కూడా అందిస్తామని తెలిపారు. ఆ కుటుంబాలు మొత్తాన్ని ఆర్థిక స్వాతంత్రంతో సంతోషంగా జీవించేలా చేయడమే తమ లక్ష్యమన్నారు.

అది సాకారమైన రోజు వ్యక్తిగతంగా తమకు కూడా ఆత్మ సంతృప్తిగా అనిపిస్తుందని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఒక బాధ్యతగా స్వీకరిస్తున్నామన్నారు. తమలానే ఇలా బంగారు కుటుంబాల దత్తతకు ముందుకు వచ్చిన వారందరికీ అభినందనలు తెలిపారు. సదాశయంతో అంతా ఇలా కలసికట్టుగా ముందుకు సాగితే రాష్ట్రంలో వేగంగా పేదరికం నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. ప్రభుత్వం, శివశక్తి ఫౌండేషన్ ద్వారా అన్ని విధాలా వారికి అండగా నిలుస్తామని అన్నారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు సతీమణి, శివశక్తి ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ లీలావతి కమ్మరివారిపాలెం ఎంపిక చేసిన బంగారుకుటుంబాల పరిస్థితులు చూసినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి అవకాశం ఇచ్చారని అనిపించిందన్నారు. ఇలాంటి కాలనీలకు వచ్చినప్పుడు అసలైన కష్టాల గురించి వీలు కలుగుతుందన్నారు. పీ-4 ద్వారా వారికి మేలు చేసే అవకాశం రావడం ఎంతో సంతృప్తిని కూడా ఇస్తోందన్నారు. లబ్దిదారుల కుటుంబాలతో మాట్లాడినప్పుడు వారి అవసరాలన్నీ రాసుకున్నామని, రానున్న రోజుల్లో వాటికి తగినవిధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు.

రాష్ట్రంలో పేదరికం నిర్మూలనకు ఇలాంటి కార్యక్రమం పెట్టినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అవకాశం ఉన్న వారంతా సీఎం చంద్రబాబును ఆదర్శంగా తీసుకుని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. బంగారు కుటుంబాలుగా ఎంపికైన వారంతా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, లీలావతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఆకుపాటి ఆధ్వర్యంలో మెగాస్టార్ జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 22)

బెంగుళూరు బి నారాయణపురలోని జియంఆర్ పీజీ నందు ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ అధ్వర్యంలో పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకల ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కర్ణాటక (రాయల్ పీపుల్స్ ఫ్రంట్) అధ్యక్షులు మంజునాథ్ రాయల్, ప్రకాశం జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మహేంద్ర, పాలపర్తి రాంబాబు, ఆకుపాటి మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.



# దోమల నివారణకై ఫాగింగ్ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 22)

మండల పరిధిలోని భీమవరం గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ అంజయ్య ఆధ్వర్యంలో దోమల నివారణలో భాగంగా పాగింగ్ నిర్వహించడం జరిగింది. శుక్రవారం మొదలు గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో పాగింగ్ నిర్వహిస్తామని పంచాయతీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు జాజుల రవి, పార్టీ నాయకులు కె రామరాజు, పంచాయతీ శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

